నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com

దంపతుల చిత్రపటాలకు నివాళులర్పించిన వీరేశం

నవతెలంగాణ -నకిరేకల్

కేతపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన న్యాయవాది బొబ్బలి నరసింహారెడ్డి సరోజిని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం వారి దశదిన కార్యక్రమం పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వివిధ పార్టీల నాయకులు, సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

ఉచిత చేప పిల్లలతో మత్స్యకారులకు ఉపాధి

నవతెలంగాణ-పెద్దవూర



ఉచిత చేపపిల్లలతో మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడానికే పంపిణీ చేస్తుందని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చలకుర్తి ఊర చెరువులో హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డితో కలిసి ఉచిత చేపపిల్లల విడుదల చేసి మాట్లాడుతూ జిల్లాలో నిండిన అన్ని చెరువులు, కుంటల్లో ఉచిత చేప పిల్లలను పోయనున్నట్లు తెలిపారు.ఊర చెరువులో 36000 రవ్వ, బొచ్చ,పాంప్లెంట్స్, వంటి చేపపిల్లలు చెరువులో విడుదల చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి లలిత వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పిల్లి శంకర్,సల్ల హన్మంత్ రెడ్డి,సొసైటీ చైర్మెన్ పిట్టల చిన్నయ్య, వైస్ చైర్మెన్ పూల సైదులు, కార్యదర్శి పూల దుర్గయ్య, డైరెక్టర్‌లు నార్ల శ్రీనివాస్ బక్క చిన ఎల్లయ్య, బక్క నారయ్య,బక్క పెద్ద ఎల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- మహాసభల కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో ఆ పార్టీ నల్గొండ జిల్లా 21 వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా సభలకు జిల్లాలోని 33 మండలాలు, 8 మున్సిపాలిటి నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. డిసెంబర్ 2న మహా ప్రజాప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సురంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వల్ల పనులు నత్త నడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సొరంగ మార్గం ఇంకా 10 కిలోమీటర్లు మిగిలే ఉందని ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పూర్తి కోసం సిపిఎం నిరంతరం ఆందోళన చేస్తుందని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎడమ కాలువతోపాటు డిస్ట్రిబ్యూటర్లు, లిఫ్టుల మరమ్మతులు చేసేందుకు, మూసీ ప్రాజెక్టులో పూడిక తీసి కుడి, ఎడమ కాలువల రిపేరు, ఆధునికరణకు నిధులు కేటాయించాలన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామని చెప్పారు. మిర్యాలగూడలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, నాయకులు కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాతంగి సోమయ్య, మహమ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో మార్పు

- రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



చెడును పారదోలి మంచిని పెంపొందించేందుకు చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని రోడ్డు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో శనివారం మంత్రి రూ. 37 కోట్లతో నిర్మించనున్న పరిపాలనా భవనం, బాలికల హాస్టల్‌కు అదనపు భవనం, క్యాంపస్‌లోని రెండో దశ సీసీ రోడ్లు సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం అలనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి సారధ్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేశానని, గత పది సంవత్సరాలుగా పాలకులు విశ్వవిద్యాలయం అభివృద్ధి కి సహకరించలేదని దీంతో అభివృద్ధి చెందాల్సిన యూనివర్సిటీ కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సూక్తి 'కలలను సాకారం' చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమగ్ర పరిష్కారాలతో సామాజిక సవాళ్లను పరిష్కరించే 'స్టార్టప్‌లు, ఇన్నోవేటర్‌లు'గా ఎదగాలని కాంక్షించారు. రాష్ట్రంలో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీలకు ధీటుగా మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం దేశంలోని మేటి సంస్థల్లో ఒకటిగా ఎదగాలనేదే తన బలమైన ఆకాంక్షఅన్నారు. ఉద్యోగ భద్రత, అవసరమైన కార్యక్రమాలకు నిధులు, క్యాంపస్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు వంటి సవాళ్లను పరిష్కరిస్తానన్నారు. సంస్థ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థులు సైతం క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలతో తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలన్నారు .

రూ.10 లక్షల విలువ గల పుస్తకాలు ఆవిష్కరణ

మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ విరాళంగా అందించిన పుస్తకాలను గ్రంథాలయంలో ఆవిష్కరించారు.. విద్యార్థులు సోషల్ మీడియాను సవాళ్ల ఎదుర్కొనే సాధనంగా వినియోగించాలని, నిరంతర అధ్యయనంతోనే ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం సాధ్యమవుతుందన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సకల సదుపాయాలతో హైదరాబాదుకు అత్యంత సమీపంగా ఉన్న దృష్ట్యా పోటీ తత్వంతో సంస్థ ఉన్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి.
ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

ప్రారంభోపన్యాసంలో ఎంజియూ స్థితిగతులు, రాబోయే విద్యా సంవత్సరాల్లో విశ్వవిద్యాలయం పురోగతి, దాని సవాళ్లు , ప్రతిపాదిత కార్యక్రమాలపై ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ నివేదిక సమర్పిస్తూ, అధ్యాపకులు , అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు, నూతనంగా ప్రవేశపెట్టదలచిన కోర్సులను వివరిస్తూ విద్యార్థులు నైపుణ్యాల పెంపునకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం కోసం మంత్రిని అభ్యర్థించారు.

యూనివర్సిటీ ఎదుగుదలకు తన వంతు కృషి చేస్తా
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎదుగుదలకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో రెసిడెంట్ డాక్టర్‌ను నియమించాలని జిల్లా వైద్య ,ఆరోగ్య అధికారికి సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలన్నారు. చదువులో రానించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని బాలికలను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలువాల ర,- ఓ ఎస్‌డివిసి , ప్రొఫెసర్ కె .అంజిరెడ్డి ,ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై ప్రశాంతి , డాక్టర్ ఎం .రమేష్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వి .రమణారెడ్డి, డాక్టర్ ప్రేమ్ సాగర్, అరుణప్రియ, డాక్టర్ దోమల రమేష్, డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డాక్టర్ మద్దిలేటి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ ఎంవీ గోనారెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య కాంగ్రెస్ నాయకులు , భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, సాగర్ల సైదులు, భరత్ పాల్గొన్నారు.

గొర్రెల మందపైకి దూసుకెళ్లిన లారీ

- 15 గొర్రెలు మృతి

నవతెలంగాణ -దేవరకొండ



గొర్రెల మందపైకి లారీ దూసుకెళ్లడంతో 15 గొర్రెలు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి దేవరకొండ మండలం పడమటి పల్లిలో జరిగినట్లు సీఐ నరసింహులు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నుండి దేవరకొండ కు వస్తున్న లారీ పడమటిపల్లి గ్రామ శివారులో గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటమ్మ చెందిన గొర్రెలతో ఇంటికి వెళ్తున్న సమయంలో గొర్రెల మంద పై లారీ ఎక్కియడం తో 15 గొర్రెలు అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో రెండవ స్థానంలో గ్రీన్ గ్రోవ్ విద్యార్థి అఖిల్ నందన్


నవతెలంగాన-చిట్యాల



మున్సిపాలిటీపరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కట్ట అఖిల్ నందన్ తెలంగాణ రాష్ట్ర 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ 17 బాలుర హాకీ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి నల్గొండ జట్టు తరపున రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిలిచిన అఖిల్ నందన్ ను పలువురు అభినందించారు . పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అఖిల్ నందన్ జిల్లా స్థాయి నుంచి తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుల గంగపూరం రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

11న మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభ

నవతెలంగాణ -నకిరేకల్



మానవ హక్కుల వేదిక జిల్లా పదవ మహాసభను ఈనెల 10న పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు వేదిక రాష్ట్ర బాధ్యులు జి మోహన్ తెలిపారు శనివారం పట్టణంలో మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ ఈ మహాసభలకు పర్యావరణ శాస్త్రవేత్త బాబురావు హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో దేశంలో, రాష్ట్రంలో ప్రజల స్థితిగతులు, రాజకీయ పార్టీలు, పర్యావరణ పరిస్థితులు తదితర అంశాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ఈ సభలకు ప్రజాస్వామ్యకవాదులు, ప్రజలందరూ హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు చింతమల్ల గురాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి వీరస్వామి, అద్దంకి దశరథ, జి ఎస్ ఎన్ ప్రసాద్, శెట్టిపల్లి కాశీరాం పాల్గొన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందజేశారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు పంతంగి సోమయ్య కు రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు అయ్యాయి. దీంతో సికింద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ఆయన భార్య జ్యోతి కి రూ. 20000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్ ఉన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లో షేక్ మధార్ తల్లి షేక్ మహబూబీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి శాసన సభ్యులు వేముల వీరేశం అందజేసిన ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత-శ్రీనివాస్ కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ చౌగోని రాములమ్మ-సైదులు, మాజీ వార్డు మెంబర్ గంగాధర పద్మావతి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న , మంగినపల్లి రాజు, ముత్యాలమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ గంగాధర యోగానందం, శివాలయం కమిటీ డైరెక్టర్ బొప్పని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్
- సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన



నవతెలంగాణ- చిట్యాల

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. చిట్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు, తేమశాతం,తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని, సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని అధికారులని ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం ఎన్ని రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారని, తేమ శాతం ఎంత ఉంది అనే విషయాలను పలువురు రైతులను అడిగి తెలుసుకున్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పంచాయతీరాజ్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలు పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్క విషయాన్నీ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని పూరించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఎన్యుమరేటర్ కి తోడుగా ఇంకొక అసిస్టెంట్ ఏర్పాటు చేసి నిర్దిష్ట సమయంలో పూర్తిచేసేలా చూడాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎమ్మార్వో జి.కృష్ణ నాయక్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఆర్ఐ జానీ షరీఫ్, పీఏసీఎస్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులు మధ్యాహ్న భోజన నిధులు పెంచకపోవడంతో నాణ్యమైన భోజనం అందడంలేదని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు కోరారు. శనివారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులు ఉండే సంక్షేమ గృహ విద్యార్థులకు మెస్ ,కాస్మెటిక్ పెంచిందన్నారు. ఇది ఎస్ఎఫ్ఐ పోరాట విజయమని అన్నారు. నీళ్ల చారు ,ఉడికి ఉడకని అన్నంతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పిల్లలకు అందుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలవిద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సంబంధించిన బిల్లులను తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. లైంగికదాడులు, దౌర్జన్యాలు ,దొంగతనాలు చేసి జైల్లో ఉంటున్న ఖైదీకి 87రూపాయలతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని, ఈ దేశానికి కాబోయే బావి భారత పౌరులకు రూ.8 ,తొమ్మిది పదో తరగతి విద్యార్థులకు పది రూపాయలతో మధ్యాహ్న భోజనం ఏ విధంగా సాధ్యపడుతుందో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తక్షణమే మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, కుర్ర సైదా నాయక్ బుడిగ వెంకటేష్, కోరే రమేష్ ముస్కు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ చరిత్రలో ..

మరో మైలురాయి సృష్టించిన శ్రీ చైతన్య పాఠశాల



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

విద్యా రంగ చరిత్రలో శ్రీ చైతన్య పాఠశాల సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డుతో మరో మైలురాయి సృష్టించిందని పాఠశాల మిర్యాలగూడ ఇన్‌చార్జి సుజిత అన్నారు. నవంబర్ 26న ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డు ఈవెంట్లో రాష్ట్రాల నుండి 10000 మంది శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొని మూడు గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలను ఏకకాలంలో పట్టించి ప్రపంచా రికార్డు సృష్టించారని ఆమె తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులు మూడు నుంచి పది సంవత్సరాల లోపు చిన్నారులే కావడం విశేషం అని అన్నారు. ఈ ఈవెంట్ కు యూకే లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యక్ష సాక్షిగా నిలిచి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంస పత్రాలు అందజేసినట్లు తెలిపారు. తమ విద్యాసంస్థల్లోని విద్యార్థులు 39 సంవత్సరాలకు పైగా జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో విజయాలను సొంతం చేసుకుంటున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలల్లో సమగ్ర శిక్షణ పద్ధతులు, అనుభవతులైన అధ్యాపకులు, ఆధునిక వనరులు వంటివి ఉన్నాయన్నారు. ఒలంపియాడ్స్, ఐఐటి, జేఈఈ, నీట్ లలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్ మరియు నీట్ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకును సాధించి తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొందని పేర్కొన్నారు.

తప్పుల్లేకుండా సర్వే చేయాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-దేవరకొండ

కుటుంబ సర్వేలో తప్పుల్లేకుండా ఎన్యుమరేటర్లు ,సిబ్బంది సర్వే చేయాలని ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ డివిజన్‌లో పీఏ పల్లి, నేరేడు గుమ్మ ,గుండ్లపల్లి ,గుర్రంపూడ్ మండలాల్లో సామాజిక, ఆర్థిక సర్వే పురోగతిని సమీక్షించారు. సర్వే పనితీరును పరిశీలిస్తూ అధికారులు మరియు సిబ్బందితోపాటు ఇతర సర్వే సహాయకులతో సమావేశమై సర్వే పురోగతికి సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. సర్వే ప్రాముఖ్యతను అందరికీ వివరించి గడువులోపు సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

గడువులోగా సర్వేను పూర్తి చేయాలి



కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు గడువులోగా పూర్తి చేయాలని ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఇంటింటి సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించి గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో బాలరాజు రెడ్డి, ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

టీడీపీ భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా కృష్ణాచారి

నవతెలంగాణ -నకిరేకల్

టీడీపీ భువనగిరి పార్లమెంటు అడ్ హక్ కమిటీ కన్వీనర్‌గా నకిరేకల్ నియోజక వర్గానికి చెందిన కుందారపు కృష్ణ చారి నియమితు లయ్యారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా అంజయ్య, రాపోలు నరసింహ, నన్నూరి నర్సిరెడ్డి, నూకల శ్రీధర్ రెడ్డి, నక్క రాం భాణేష్ ముదిరాజ్, గద్దపాటి వెంకటేశ్వర్లులకు అవకాశం దక్కింది.

సమగ్ర కుటుంబ సర్వేకు

జిల్లాలో 5 లక్షలా 3411 ఇండ్ల గుర్తింపు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇండ్ల జాబితాను పూర్తి చేయడం జరిగిందని జిల్లాలో మొత్తం 5 లక్షల 3411 ఇండ్లను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే పై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ శనివారం నుండి కుటుంబ వివరాల సేకరణను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 3970 ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేశామని, ఇందులో గ్రామీణ ప్రాంతంలో 3131, పట్టణ ప్రాంతంలో 839 ఎన్యుమరేషన్ బ్లాక్లు ఉన్నాయని చెప్పారు. 3832 మంది ఎన్యుమరేటర్లు,386 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చారిత్రక కార్యక్రమామని, భవిష్యత్తులో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటా వివిధ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు ఆధార్, ధరణి, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని, దీని వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని, సమగ్ర కుటుంబ సర్వే సమాచారం అంతటిని గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికి ఈ సమాచారాన్ని ఇవ్వడం జరగదని, అలాగే ప్రశ్నల ద్వారా సేకరించిన వివరాలను జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందని, అన్ని వివరాలు డేటా ఎంట్రీ నమోదు చేసి భద్రపరుస్తామని తెలిపారు. ఇందుకు మండల, మున్సిపల్ స్థాయిలలో అందుబాటులో ఉన్న సుమారు 2,835 డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించామని, అవసరమైతే మరి కొంతమందిని గుర్తిస్తామని చెప్పారు. ఎన్యుమరేటర్లు దగ్గరుండి డేటా ఎంట్రీ చేయిస్తారని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలకు ఇంక్రిప్షన్ కోడ్ ఉంటుందని, అందువల్ల ఈ వివరాలన్నీ ఆటోమేటిగగా గోప్యంగా ఉంటాయన్నారు. సర్వేకు సంబంధించి ప్రజలను ప్రభుత్వం ఇలాంటి ఓటిపి చెప్పమని అడగడం, లేదా లింకు పంపించడం వంటివి ప్రభుత్వం తరపున చేయదని ,బ్యాంక్ ,ఆధార్ నంబర్ల వల్ల ఎలాంటి దుర్వినియోగం కాదని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు సూక్ష్మస్థాయిలో పనికి వస్తాయని, అన్ని రెసిడెన్షియల్ ఆవాసాలలో వీటిని సేకరించడం జరుగుతుందని, శాస్త్రయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ అశోక్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు ,మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు. .

కాటమయ్య రక్షణ కవచాలను కల్లుగీత కార్మికులకు ఇవ్వాలి

- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కాటమయ్య రక్షణ కవచాలను కల్లుగీత వృత్తి చేసే నిజమైన గీత కార్మికులకు ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు.శనివారం నల్లగొండలోని వృత్తిదారుల కార్యాలయంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా నిజమైన కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలన్నారు. కాటమయ్య రక్షణ కవచాలను అర్హులకు ఇవ్వకుండా వృత్తిలో లేనివారికి ఇవ్వడం వలన నిజమైన కల్లుగీత కార్మికులకుతీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జిల్లాలో 25వేల మంది కల్లుగీత వృతిపై ఆధారపడి జీవిస్తున్నారని, తాటి చెట్టుఎక్కే క్రమంలోప్రమాదం జరిగిన వందలాదిమందిగీత కార్మికులకు కాళ్ల చేతులు, నడుములు విరిగాయన్నారు. తక్షణమే సేఫ్టీ మోకులు అందించి గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగిభూములకు ధరలు పెరగడంతో తాటి, ఈత చెట్లను నరికి వేస్తున్నారని, వారిపై నాన్ బేయిలబుల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించే విధంగాచట్టం తీసుకురావాలని కోరారు. గత ప్రభుత్వం నెక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ ఏర్పాటు చేసిందని, దీనినిటాడి కార్పొరేషన్ ద్వారా నిర్వహించి జిల్లాలకు విస్తరింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంజిల్లా గౌరవ అధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు, జిల్లా ఉపాధ్యక్షులుఉప్పల గోపాల్, జిల్లా సహాయ కార్యదర్శిలు రాచకొండ వెంకట్ గౌడ్, జెర్రిపోతుల ధనంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మొదలైన ఇంటింటి సమగ్ర కులగణన సర్వే

నవతెలంగాణ-తిరుమలగిరి



పట్టణంలో శనివారం సోషల్ ఎకనామిక్ సర్వే ప్రారంభించారు. పట్టణ పరిధిలో 2011 సెన్సెస్ ప్రకారం 37 ఎన్యుమరేటర్ బ్లాక్ లకు గాను అప్పటి కుటుంబాల సంఖ్య 4616 ఉండగా, ప్రస్తుతం హౌస్ లిస్టింగ్ సర్వే పూర్తి అయినందున పట్టణ పరిధిలో మొత్తం 6236 కుటుంబాలను గుర్తించినట్టు కమిషనర్ బుచ్చిబాబు తెలిపారు.వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 51 మంది ఉద్యోగులను ఎన్యుమరేటర్లుగా విధులు కేటాయించి,ప్రతి 10 మంది ఎన్యు మరేటర్స్‌కి ఒక సూపర్వైజర్ చొప్పున 5గురు సూపర్వైజర్లని నియమించి శనివారం స్థానిక పట్టణ పరిధిలో అన్ని వార్డులలో సోషల్ ఎకనామిక్ సర్వే చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు.ఈ సర్వేలో మున్సిపల్ వార్డు అధికారులు, బిల్లు కలెక్టర్లు, టీచర్స్ అంగన్వాడీ టీచర్స్‌మరియు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

నేడు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం వనభోజన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్



కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు ఆదివారం నిర్వహిస్తున్న కార్తీకమాస వనభోజన మహోత్సవాలకు నియోజకవర్గ మేళ్లచెరువు మండల గ్రామాల కమ్మ కుటుంబ సభ్యులు తరలిరావాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ సమీపంలోని ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడితోటలో వనభోజన మహోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు.ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఉన్న కార్తీక మాసంలో వనభోజన మహోత్సవంలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు అందరూ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాకతీయ కమ్మసంఘం నాయకులు నలజాల శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణ, సాగర్ పాల్గొన్నారు.

మతం మత్తులో యువత

- భవిష్యత్ కమ్యూనిస్టులదే
- ఎర్రజెండా రాజ్యం రావడం ఖాయం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దేశంలో మత రాజకీయాలతో నేటి యువత మతం మత్తులో మునిగిపోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో జరిగిన ఆ పార్టీ మండల ఎనిమదవ మహాసభకు మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, నెమ్మాది లక్ష్మి అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ శ్రీలంకలో 4 శాతం నుండి 45 శాతానికి ఎర్రజెండా ఓటింగ్ పెరిగిందన్నారు. ప్రపంచ, దేశ భవిష్యత్ కమ్యూనిస్టులదేనని, రానున్న రోజుల్లో ఎర్రజెండా రాజ్యం రావడం ఖాయమన్నారు. పెట్టుబడిదారి విధానం పతనం ఖాయమని జోస్యంచెప్పారు. భారతదేశం సర్వమత సమ్మేళనమని, భారతదేశం హిందుత్వ దేశం ఎలా అవుతుందని ప్రశ్నించారు. మోడీ ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని విమర్శించారు. మత భవనాలను కూలగొట్టేది బీజేపీ మళ్ళీ కూలగొట్టారని గొడవ చేసేది బీజేపీ అని దుయ్యబట్టారు. మతోన్మాద బీజేపీని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు.



దేశంలోని మతోన్మాద శక్తులు బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు.పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలి స్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. ఆరోపించారు. రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందన్నారు. పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకురాలు గుర్రం గోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలో ఈ మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికను మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామశర్మ, బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి, ఉందంటే స్వర్గం మర్రిపల్లి వెంకయ్య, కొండమీద పెద్దలు, ములుగురి వెంకయ్య, ధనియాకుల లక్ష్మమ్మలకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, ధనియకుల శ్రీకాంత్, చినపంగ నరసయ్య, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, పట్టణ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, మండల కమిటీ సభ్యులు, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, నెమ్మాది అడివయ్యా, ఇరుగు రమేష్, నెమ్మాది లక్ష్మి, ఐయితబోయిన సత్యం, లక్కపాక ముత్తయ్య, కొండేటి రాములు, ధనియాకుల శ్రీనివాస్, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, రణపంగ బుచ్చి రాములు, కొండమీది రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

- జాయింట్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట



ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు. శనివారం స్థానిక 39 వార్డులో జరుగుతున్న కుటుంబ సర్వే ను తనిఖీ చేసిన ఆయన మాట్లాడారు. వారు అడిగే ప్రశ్నలకు సరియెన సమాధానము ఇవ్వాన్నారు. పట్టణంలోని 39800 నివాస గృహాల వివరాలను ఎన్యుమరేటర్లు (గణకులు) గుర్తించారని తెలిపారు. ఇందులో 75 ప్రశ్నలుంటాయని 59 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలతో ఇది సాగుతుందని తెలిపారు. పార్ట్-1, పార్ట్-2 కింద ఎనిమిది పేజీల్లో సమాచారం సేకరించనున్నారని చెప్పారు. పట్టణంలోని 48 వార్డుల వారీగా గణకులు కుటుంబ సభ్యుల వివరాలు సేకరించనున్నారని పేర్కొన్నారు. పట్టణంలో గుర్తించిన ఇళ్లకు 260 ఎన్యుమ రేటర్లు, 30 సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి గణకుడు 153 ఇళ్లకు సంబంధించిన కుటుంబ వివరాలు సేకరించనున్నారని పేర్కొన్నారు.సర్వేలో భాగంగా కుటుంబ యజమాని, సభ్యుల వివరాలు నిర్దే శిత ఫారంపై నమోదు చేస్తారని చెప్పారు. ఇంటి పెద్ద, కుటుంబ సభ్యులు తగిన గుర్తింపు పత్రాలు,ఆధార్, రేషన్ కార్డు, ఇంటి పన్ను రసీదు, ధరణి పట్టాదారు పాస్ పుస్త కాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు.ఎన్యుమరేటర్లు చేపట్టిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తారని తెలిపారు. సూపర్ వైజర్లు, ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తారని తెలిపారు. గణకులు అందించిన సమాచారాన్ని కంప్యూటర్ ఆపరేటర్లు ఆన్లైన్లో పొందుపరుస్తారని పేర్కొన్నారు.చేసిన తర్వాత యజమాని లేదా కుటుంబ సభ్యుల సంతకం తీసుకుంటారని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కుటుంబ సమగ్ర సర్వేలో పట్టణ ప్రజలు ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన పత్రాలు సమర్పించాలని తప్పుడు సమాచారం అందిస్తే ఆన్ లైన్లో అలాగే నమోదవుతుందని తెలిపారు. సిబ్బందికి సహకరించి తప్పుడు సమాచారం ఇవ్వకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,ఎస్.సి కార్పొరేషన్ ఇ. డీ .శ్రీనివాసు నాయక్ , గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో మనిషికి పునర్జన్మ

- డీఎస్పీ రవి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ఇవ్వడమేనని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. శనివారం మండల పరిధిలోని గట్టికల్లు గ్రామం లో మద్యపాన నిషేధ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తం దానం చేసి నట్లయితే ప్రాణం పోసిన వారవుతారన్నారు.. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గట్టికల్లు లో మద్యపానం నిషేధాన్ని ప్రారంభించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ఆత్మకూరు మండలం అంటేనే న్యాయ పోరాటంలో చైతన్యవంతమైనదని అన్యాయం ఎక్కడ జరిగిన న్యాయ పోరాటం చేయడంలో ఆత్మకూరు గ్రామాల ప్రజలు ముందుంటారని అన్నారు. సమస్యాత్మక గ్రామంగా ఉన్న గట్టికల్ ను రాబోయే ఎన్నికలలో శాంతి యుత గ్రామంగా చేస్తామన్నారు. అనంతరం గ్రామ యువజన సంఘాల యువకులు రక్తదానాన్ని చేశారు. గ్రామ మద్యపాన శాఖ కమిటీ యువజనన సంఘాలు డి.ఎస్.పి రవి చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నాయకులు బైరు వెంకన్నగౌడ్ ,స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత భూపతి రాములును, సొంత ఖర్చులతో గ్రామంలో ని రోడ్లను మరమ్మతు చేసిన సంధ్యాల నాగార్జునను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ బాధ్యులు దండా వెంకటరెడ్డి, దొంతగాని కరుణాకర్ గౌడ్, గంపల కృపాకర్, గూగుల్ గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను దూషించడం ..రేవంత్ నీచ సంస్కృతికి నిదర్శనం

- ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది
- పేటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-సూర్యాపేట



మూసీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు మంత్రులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులపై నోరు పారేసుకోవడంవారి నీచ సంస్కృతికి నిదర్శనమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా నిరసిస్తూ శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేడు అనుభవిస్తున్న పదవి కేసీఆర్ తెచ్చినదే అన్నారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకొని, సాధించుకున్న తెలంగాణను సుభిక్షంగా ఉంచిన కేసీఆర్ పై దుర్భాషలాడడం రేవంత్ రెడ్డి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 420హామీలు ఇచ్చి అమలు చేయడం చేతకాక డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. మూసీని బాగు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు అడ్డు పడుతున్నారనడం సిగ్గు చేటన్నారు. మూసీని కలుషితం చేసి మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీనే అనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు, పత్తి కొనడం లేదని రైతుబంధు ఊసు లేదన్నారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ పై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని ప్రజల చేతుల్లో చెప్పు దెబ్బలు తప్పవన్నారు. రేవంత్ కేసీఆర్ వద్దకు వెళ్ళి క్షమాపణ చెబితేనే ప్రజలు క్షమిస్తారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పట్టణ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, పెన్పహాడ్, ఆత్మకూర్.ఎస్ మండల పార్టీల అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, దొంగరి యుగందర్, నాయకులు బత్తుల రమేష్, ఆకుల లవకుశ, గండూరి కృపాకర్, బత్తుల జాని, ఎస్.కె.రఫీ, చింతలపాటి మధు, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, గుడిసె శేకర్, రఫీ, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్కాట్లాండ్ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



వివిధ దేశాల్లోని పర్యాటక ప్రాంతాలనుతెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి తదితరులు సందర్శిస్తున్నారు. పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచనలో భాగంగా వివిధ దేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలు ఎలా ఉన్నాయో గత కొన్ని రోజులుగా పరిశీలిస్తున్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనలో భాగంగా ఇటీవల లండన్‌లో పర్యటించిన అనంతరం ప్రస్తుతం స్కాట్లాండ్ పర్యాటక ప్రాంతాలను శనివారం తెలంగాణ ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా స్కాట్లాండ్ లోని ఎడింబర్గ్ కాసిల్ ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిలు సందర్శించారు. అనంతరం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి స్కాట్లాండ్ లో స్కాచ్ డిస్టిరీస్ ను తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు (గద్వాల్) బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, (కల్వకుర్తి) కసిరెడ్డి నారాయణరెడ్డి, (అచంపెట్) వంశీకృష్ణ, (నాగర్ కర్నూల్) రాజేష్‌రెడ్డి, (జడ్చర్ల) అనిరుధ్ రెడ్డి, (జుక్కల్) లక్ష్మీకాంతరావు సందర్శించి పరిశీలించారు.

పాత సిబ్బందినే క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-మునగాల

నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై లిఫ్టుల్లో పనిచేస్తున్న పాత సిబ్బందినే క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం కొక్కిరేణిలో పార్టీ సీనియర్ నాయకు లు ములకలపల్లి సైదులు అధ్యక్షతన ఆపార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్టు ఇరిగేషన్‌లలో నూతనంగా లస్కర్లు, హెల్పర్లు నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.అయితే ఎన్నో ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు లిఫ్ట్ ఎత్తి పోతల పథకంలో విధులు నిర్వహించిన వారందరి వివరాలను సేకరించి వారినే తిరిగి ప్రభుత్వం లస్కర్లుగా,హెల్పర్లుగా ఉద్యోగులుగా నియమించాలన్నారు. కొత్త వారిని ఎంపిక చేస్తే ఎత్తిపోతల పథకంలో పూర్తి నీటి సామర్థ్యం,పంట కాలువలు, రైతుల సా గు భూములు వివరాలు, లిఫ్ట్ నిర్వహణలో లోపాలు చోటు చేసుకునే అవకాశం వుందన్నారు. ఎత్తిపోతలున జావుగానడవాలంటే పాతవారినే ప్రభుత్వం క్రమబద్ధీకరిం చాలన్నారు. కొత్తవారిని ఎంపిక చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నందిగామ సైదులు,మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, రావులపెంట బ్రహ్మం, ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి ,రా వులపెంట శేషగిరి, సైదులు, రావులపెంట వెంకన్న, నిడికొండ శంభయ్య, ఇంటూరి హుస్సేన్, కామల్ల ప్రసాద్, నారాయణ పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

- 117.3 గ్రాముల బంగారు, రూ.1.20 లక్షలు సీజ్

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



పగలు సైకిల్‌పై రెక్కీ నిర్వహిస్తూ రాత్రి తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను సూర్యాపేట రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ రవి కేసు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం వడలి గ్రామం మల్లేపల్లికి బజారుకు చెందిన కొండెపుడి రామకృష్ణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో సైకిల్‌పై తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. నేరస్తునిపై 40 కేసులు నమోదు కాగా చర్లపల్లి జైలులో రెండున్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపినట్లు తెలిపారు. శనివారం జనగాం క్రాస్ రోడ్డులో అనుమానస్పదంగా సంచరిస్తున్న రామకృష్ణను పట్టుకొని విచారించగా జూన్ నెలలో పీఎస్ఆర్ టౌన్షిప్, అక్టోబర్ 31న వజ్ర టౌన్ షిప్‌లో దొంగతనాలు చేసినట్లు నేరం అంగీకరించారన్నారు. నుంచి 117.3 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది సుదర్శన్, వేణు, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దినసరికూలీలకు శ్రమకు తగిన వేతనం పెంచాలని వినతి

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్



రైస్‌మిల్లులో పనిచేసే దినసరి కూలీలకు శ్రమకు తగిన వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. శనివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ని త్యావసర వస్తువుల ధరలతో కూలీల జీవన ప్రమాణం ఇబ్బందిగా మారి ందన్నారు. అట్టి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని నూతన కూలి ధరల ఒప్పందానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా హుజూర్ నగర్‌లో రోడ్లు, కాలువల వెంట ఏండకుపైగా గుడిసెలు వేసుకొని నివాసం గడుపుతున్న వారికి స్థానికంగా నిర్మాణంలో ఉన్న మోడల్‌కాలనీలో మొదటి ప్రాధాన్య తనిస్తూ నివాసాలు కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు చింత కాయల పర్వతాలు, కొప్పెర లాలయ్య, ఇంటి తిరపయ్య, కూలీల అధ్యక్ష ,కార్యదర్శులు చింతల వెంకటమ్మ, నాగువెల్లి మంగమ్మ, లింగమ్మ, రాధా, సునీత, లింగమ్మ, పద్మ, మల్లేశ్వరి, చంద్రకళ, సైదమ్మ, మాధవి తదితరులు ఉన్నారు.

యువత ఓటును నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు.శనివారం పోలింగ్ స్టేషన్లలో కొత్త గా చేర్పించే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటరు నమోదు కొరకు ప్రతి పోలింగ్‌స్టేషన్‌లలో స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఓటరుగా నమోదు కాని యువతి యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారపరాజు రామారావు ఉన్నారు.

నౌకాదళ థింక్యూ క్విజ్ లో రాణించిన కోదాడ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్



భారత నౌకాదళ థింక్యూ క్విజ్‌లో కోదాడ పట్టణానికి చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు ఏడవ స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ చూపారు అని ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత నౌకాదళం ప్రతిష్టాత్మకంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు థింక్యూ క్విజ్ 2024 తుది పోటీలను నవంబర్ 7 , 8వ తేదిలలో కేరళ రాష్ట్రంలోని ఎఝిమలలో గల భారత నావికా శిక్షణా కేంద్రంలో నిర్వహించారన్నారు. సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో (3) దశల్లో ఈ పోటీలు నిర్వహించగా దేశవ్యాప్తంగా 17,000 పాఠశాలలు పాల్గొన్నాయన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన (16) పాఠశాలల జట్ల విద్యార్థులతో పాటు ఒక ఉపాధ్యాయుడు తల్లిదండ్రులను కూడా ఎఝిమలకు ఆహ్వాని ంచారన్నారు.ఈ పోటీలకు తెలంగాణ నుంచి కోదాడ తేజ విద్యాలయ పాఠశాల, హైదరాబాద్ నుంచి జాన్సన్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. తేజ విద్యాలయ విద్యార్థులు నోముల సృజన్ గుప్త (9వ తరగతి), కొండ్రు నవీన్ కుమార్ (10వ తరగతి), క్విజ్ శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు ఉస్తేల ధనుష్‌రెడ్డి, సృజన్ తండ్రి డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ నోముల వెంకటేశ్వర్లు హాజరయ్యారన్నారు.. నవంబర్ 5వ ,6వ తేదీలలో వీక్షిత్ భారత్ పేరిట నౌకాదళంలోకి సంబ ంధించిన అనేక విషయాలను (16) పాఠశాల విద్యార్థులకు చూపించి వివరించారన్నారు. భారత నౌకాదళం శక్తి సామర్థ్యాలు, సౌకర్యాలు, శిక్షణా నైపుణ్యాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. నవంబరు 7, 8వతేదీలలో నిర్వహించిన తుదిపోటీల్లో జైపూర్‌కు చెందిన 'జయశ్రీ పెరివాల్ పాఠశాల' విజేతగా నిలిచిందని తెలిపారు. ద్వితియ స్థానం చెన్నైకు చెందిన 'భవాన్స్ రాజాజీ విద్యాశ్రమ్' సాధించిందని తెలిపారు. కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి (7వ) స్థానంలో నిలిచారు. భారత నౌకాదళం అధిపతి దినేష్ త్రిపాఠి శశి త్రిపాఠి చేతుల మీదుగా తేజ విద్యాలయ విద్యార్థులు సృజన్ , నవీన్, అధ్యాపకుడు ధనుష్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక ఆపిల్ లాప్టాప్‌లను బహుమతిగా అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి, డైరెక్టర్ సోమిరెడ్డి విద్యార్థులను అభినందించారు.

మొల్లమాంబ విగ్రహదిమ్మెను కూల్చడం హేయం

నవతెలంగాణ-కోదాడరూరల్



మొల్లమాంబ విగ్రహదిమ్మెను కూల్చడం హేయమైన చర్య అని మట్టపల్లి కుమ్మరి సత్రం అధ్యక్షులు మామిడి రామారావు, చలిగంటి రామారావు అన్నారు. శనివారం పట్టణంలోని పబ్లిక్‌క్లబ్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. కుమ్మర్లను ఆర్థికంగా, రాజకీయంగా, వృత్తిపరంగా అనేక విధాలుగా వేలుగులోకి రాకుండా చూస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం వృత్తి కనబడకుండాపోయిందన్నారు.వారి ఉనికి కోసం ఆయా గ్రామాలలో పట్టణాలలో మొల్లమాంబ విగ్రహాలు ఏర్పాటు చేసుకుందామని అనుకున్న వాటి దిమ్మలను కూడా తొలగించేసి తొక్కి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మండలకేంద్రంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు చేసేందుకు నిర్మించిన దిమ్మెను మున్సిపల్ అధికారులు కూల్చి వేయడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, చలిగంటి ప్రసాద్, చలిగంటి దామోదర్, చలిగంటి వెంకటనర్సయ్య, గరిడేపల్లి రామకృష్ణ, సలిగంటి నాగరాజు, కొలుచలం నరేష్, చలిగంటి రంగా, పొనుగోటి శివ, అఖిల్, పలువురు కుమ్మరులు పాల్గొన్నారు.

కరువైన పంట నూర్పిడి యంత్రాలు

- పంటలు కోసేందుకు రైతుల తిప్పలు
- మిషన్ల కోసం రైతుల ఎదురు చూపులు

నవతెలంగాణ-మునగాల



వరి పంటలను కోసేందుకు నూర్పిడి యంత్రాలు దొరక్క పోవడంతో రైతులు తిప్పలు పడుతున్నారు. ఈ వానాకాలంలో యంత్రాల కొర త రైతులను వేధిస్తుంది. మిషన్ల కోసం రైతులు రోజులు వారాల త రబడి ఎదురు చూస్తున్నారు. సకాలంలో పంటలు నూర్పిడి చేయక పోతే నష్టపోయో అవకాశం వుందని రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం రైతాంగం మొత్తం పచ్చి ధాన్యాన్నే ప్రయివేటు వ్యాపారస్తులకు, మిల్లర్లకే అమ్ముకుంటున్నారు. దీంతో యంత్రంతో కోయించడం తప్పనిసరిగా మారింది. అలా కోయకపోతే పొలం పైనే వడ్లు బాగా డ్రై అయి తూకం తగ్గి పోయో అవకాశం వుంది.గత నెల కురిసిన అకాల వర్షాలకు వరి చేలు పడిపోయాయి. నేలపై వాలి పోయిన వరిని సకాలంలో కోయక పోతే పాసిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు పొలాలు నేల పాలై మరో వైపు యంత్రాలు దొరక్క రైతులు సతమత మౌతున్నారు. కూలీల చేత పొలాలను కోయించటమనేది ఎక్కడైనా మచ్చుకైనా కని పించటం లేదు. నూటికి నూరు శాతం రైతులు యంత్రాల పైనే ఆదారపడుతున్నారు. వరి కోతల సీజ న్ జోరుగా ప్రారంభమైనా యంత్రాల జాడ కనిపించడం లేదు.గతం లో ఇతర జిల్లాల నుంచి భారీ సం ఖ్యలో వరి కోతల యంత్రాలు జిల్లాకు వచ్చేవి.ఈ సీజన్‌లో ఇతర ప్రాంతాల నుంచి మిషన్లు రాలేదని రైతులు పేర్కొంటున్నారు. స్థానికంగా వుండే యంత్రాలు రైతుల అవసరాలను తీర్చలేక పోతున్నాయి. పదుల సంఖ్యలో వున్న యంత్రాలకు భారీ డిమాండ్ పెరిగింది.మిషన్లు ఎక్కడ వుంటే అక్కడికి రైతులు పరుగులు తీస్తున్నారు. గంటకు మీరు అడిగిన రూ.3 వేలు ఇస్తామని బతిమిలా డుకుంటున్నారు.అయినా సమయానికి వచ్చే పరిస్థితి లేదు.ఈ ఏడాది వర్షాలు బాగా కురవడంతో వరిసాగు పెరిగింది. మండలంలోని 11రెవెన్యూ గ్రామాల పరిధిలో సుమారు 22వేల ఎకరాల్లో వరి పంటలు నాటారు. పంటలు మొత్తం ఒకేసారి కోతకు రావటంతో యంత్రాల అవసరాలు మరింతగా పెరిగిపోయాయి. సాగు చేసిన పంటలను సకాలంలో కోయించటం కష్టంగా మారిందని రైతులు వాపోతున్నారు.

'పదేండ్ల కేసీఆర్ పాలన చరిత్ర మరవనిది'

నవతెలంగాణ-నేరేడుచర్ల



పదేండ్ల కేసిఆర్ పాలన చరిత్ర మరవనిదని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు అన్నారు. శనివారం నేడుచర్ల లోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ విద్యార్థి,యువజన, సోషల్ మీడియా విభాగం సభ్యులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత ఆరు గ్యారంటీల హామీలిచ్చి,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మాత్రం పది నెలల్లో, పాలన అస్తవ్యస్తంగా మారి రైతులను రాసి రంపాన పెడుతున్నదన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ పేరుతో ప్రజలని మభ్యపెట్టడం సరికాదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలని, వానాకాలం సీజన్ అయిపోయినా కానీ, ఇంతవరకు రైతు భరోసా పై ఊసేలేదు అని,పూర్తిస్థాయిలో రుణమాఫీ,పెన్షన్ రూ.4000 వేలు చేస్తానని, రూ.2000 కూడా సరిగ్గా అందలేదని, మిల్లర్లతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు చెయ్యకపోవడంతో మిల్లర్లు సిండికేట్‌గా మారి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను గోస పుచ్చు తున్నారని, కనీస మద్దతు ధర కూడ రైతులకు అందడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహా రావు, యల్. నాగార్జున, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు, బచ్చలకూరి నాగ శేఖర్, నాగులవంచ వాసు, కొత్త నాగయ్య, తెల్లబాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

9.10వతేదీల్లో ఓటర్ల నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-రాజపేట

ఈనెల 9, 10వ తేదీలలో రెండు రోజులు ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం బీఎల్ఓలు చేపట్టాలని తహసీల్దార్ దామోదర్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ రెండు రోజులు ఉదయం 9-00గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితా,ఫారం నెం.6,7,8 దరఖాస్తు ఫారములతో బీఎల్ఓలు ఉండాలని, ఇట్టి విషయాలు ఓటర్లకు తెలియుటకు సాయంత్రం బహుళ ప్రచారం కొరకు పంచాయితీ కార్యదర్శి ద్వారా గ్రామంలో (దండోరా) చాటింపు చేయించారు. ఉదయం పోలింగ్ కేంద్రానికి గ్రామస్తులు హాజరు కాగానే ఓటర్ల జాబితా చదివి వినిపించాలని, అట్టి జాబితాలో 18 ఏండ్లు నిండి ఓటుకు హక్కు లేని యువతీ యువకులను గుర్తించి, మరణించిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని,పేరు, ఇంటి పేరులో గాని పొరపాటులను గుర్తించాలి,వీరందరికి ఆయా ఫారం నెం 6,7,8,లలో దరఖాస్తు చేసుకోవాలని కోరాలన్నారు. ఈ కార్యక్రమం రిజిస్టర్‌లో రాసి హాజరైన గ్రామస్తులతో సంతకాలు తీసుకోవాలన్నారు.కొత్తగా వచ్చిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్‌డీఓలు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో ఆయుష్మాన్ ఫీవర్ హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శనివారం, ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్యానిపుణులచే, ఆయుష్మాన్ షివిర్ హెల్త్‌క్యాంప్స్ నిర్వహిస్తున్నట్లు ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్నరాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ హెల్త్ క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ శ్రీధర్, జనరల్ సర్జన్, డాక్టర్ జుబేరియా చర్మవ్యాధుల నిపుణులు, డాక్టర్ రహీల్ కంటి నిపుణులు, డాక్టర్ స్వప్న రాథోడ్ స్త్రీల వైద్య నిపుణురాలు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సులు, ఆరోగ్య మిత్ర, మొగలగాని కాటమయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయాలకు పూజా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం నమిల గ్రామంలో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజకు నోచుకోని అతి పురాతన మహిమాన్విత ఆలయాలకు శనివారం పూజా సామగ్రి అందించే కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా దానధర్మ ట్రస్టు సభ్యులు తెలిపారు.ధూప దీప నైవేద్యం కోసం మాతమ్మ నల్ల పోచమ్మ దుర్గమ్మ కట్ట, మైసమ్మ, పెద్దమ్మగడి మైసమ్మ, హనుమాన్, కంఠమహేశ్వర ఆలయాలకు పూజా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, పోచంగల్ల అశోక్, ఇంద్రపాల రవి, పోచంగల్ల బాబు, మార్యశివ, భాషమైన సంపత్, డొంకన సంపత్, వరిమడ్ల రాజు పాల్గొన్నారు.



15న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని ఈనెల 15వతేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వాసాల మర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు కోరారు.శనివారం వాసాల మర్రి గ్రామంలో కల్యాణ మహోత్సవ పత్రికను ఆవిష్క రించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న హనుమాన్ చందనం, 15న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామదేవతల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలోని శ్రీసాయి విద్యాధమం పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో సాయిధమం పీఠాధిపతి శ్రీ శ్రీశ్రీ స్వామీ శ్రీ రామానంద ప్రభుజీ, శ్రీ సాయి శివ సమితి ట్రస్ట్ ఇన్‌చార్జి డాక్టర్ జి.చంద్రారెడ్డి, హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



లివర్ ట్రాన్స్‌ప్లాంట్ అయ్యే ఖర్చు రూ.22 లక్షలకు హామీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు శనివారం, పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు మాట్లాడుతూ శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్టలో రామాజీపేట్ గ్రామానికి చెందిన మరపాక సుధాకర్ కుమారుడు, మరపాక సాకేత్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ అయ్యే ఖర్చు రూ.22 లక్షలకు హామీ ఇచ్చారన్నారు.ఇందుకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు బీమగాని రాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



పాశికంటి శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ చేనేత ఐక్యవేదిక కార్యవర్గంలో, ఆలేరుకు చెందిన పాశికంటి శ్రీనివాస్‌కు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా, స్థానికులు మండల కేంద్రంలో శనివారం శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జి. రామకృష్ణ, ఎం.వెంకటేష్‌గౌడ్, డి.సంతోష్, పి. కృష్ణ, పి.వెంకటేష్, రాజశేఖర్, సిద్దులు, నవీన్, సాయిమణి తదితరులు పాల్గొన్నారు.



ఏఐటీయూసీ జిల్లాస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 12న మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ కోరారు.శనివారం పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు శిక్షణా తరగతుల విజయవంతం కోసం కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లయ్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల్లశంకరయ్య, ఆ సంఘం మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, నాయకులు ఈశ్వర్, స్వామి, లింగస్వామి, రహమాన్, రామలింగం, నరేశ్, యాదయ్య, బాబు, అయిలయ్య,అర్జున్, నర్సింహా,ధనమ్మ, సంజీవ,మహేశ్,సాయిలు పాల్గొన్నారు.

డిసెంబర్ 15,16,17వ తేదీల్లో సీపీఐ(ఎం)జిల్లా మహాసభలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 15న పట్టణకేంద్రంలో వేలాది మందితో భారీ బహిరంగసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో జిల్లావ్యాప్త ఉద్యమాలకు కార్యాచరణ రూపొందుతుందని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ మహాసభలకు ప్రాధాన్యత ఉందన్నారు. రాజకీయాల్లోకి దేవున్ని లాగడం, అవకాశవాదం, ఆశ్రిత పక్షపాతం, అవినీతి పెరుగుతున్న సందర్భాల్లో ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం కోసం మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల విజయవంతం కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటుచేసినట్టు తెలిపారు.గౌరవ అధ్యక్షునిగా చెరుపల్లి సీతారాములు, అధ్యక్షునిగా జూలకంటి రంగారెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఎండి.జహంగీర్, కోశాధికారులుగా బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, ప్రచార కార్యదర్శులుగా గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్ ఎన్నికయ్యారు. 200 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటుచేశారు. ఆహ్వాన సంఘం సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజుగౌడ్, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, దాసరి పాండు, సిర్పంగి స్వామి, దోడ యాదిరెడ్డి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వెంకటేశం

- 21 మందితో మండల కమిటీ ఏర్పాటు
- మహాసభలో మండలంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై తీర్మానం

నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ(ఎం) రామన్నపేట మండల కార్యదర్శిగా రెండవసారి బొడ్డుపల్లి వెంకటేశం మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెంకటేశంతో పాటు 21 మంది మండల కమిటీకి ఎన్నికయ్యారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య తెలిపారు. మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన వెంకటేశం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా, మండల కార్యదర్శిగా, నకిరేకల్ డివిజన్ కార్యదర్శిగా, యాదాద్రి భువనగిరి ప్రథమ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమంలో పనిచేసి గత మహాసభలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ఎన్నికై ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు నిర్వహించారన్నారు.సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా జల్లెల పెంటయ్య, కూరెళ్ల నర్సింహాచారి, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులుగా మీర్ ఖాజా అలీ, గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్, ఎండి రషీద్, వేముల సైదులు, మేడి గణేష్, గొరిగే సోములు, బొడిగె రజిత, ఎర్రోళ్ల లక్ష్మమ్మ మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



పలు తీర్మానాలు ఆమోదం

సీపీఐ(ఎం) మండల మహాసభ సందర్భంగా పలు ప్రజా సమస్యల బలమైన పోరాటాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానించారు. రామన్నపేటలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయవద్దని, రామన్నపేట ప్రభుత్వాస్పత్రిని వంద పడకలుగా మార్చి ఖాళీ డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, చిట్యాల నుండి భువనగిరికి నాలుగులైన్ల రోడ్డును వేయాలని, ధర్మారెడ్డి పిలాయిపల్లి కాలువలను పూర్తి చేసి రైతాంగానికి నీరివ్వాలని, రామన్నపేట నియోజకవర్గం పునర్‌ఏర్పాటు చేయాలని, మూసీ కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి మూసి నీటికి బదులుగా గోదావరి జలాలను ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, ఆసిఫ్‌నహర్ కాలువల ద్వారా అందించాలని, పలు సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానం చేశారు.

హౌసింగ్ లిస్ట్ సర్వీస్‌ను దిగ్విజయంగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతురావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హౌస్ లిస్టింగ్ సర్వీస్‌ను దిగ్విజయంగా నిర్వహించాలని, అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయ్యేవరకు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో అన్నారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకుని వెళ్లారని, ఇదే రీతిలో సమగ్ర కుటుంబసర్వేను కూడా కోరారు.జిల్లాలో ప్రాజెక్టెడ్ హౌస్ హోల్డ్ 247356,ఉండ గా ఇప్పుడు 255713 ఇండ్లకు స్టిక్కర్ వేయడం జరిగింద న్నారు. ఈ సర్వేలో 178 మంది అధికారులను ఫీల్డ్ మీద ఉంచడం జరిగిందని, 1782 ఎన్నిమరేటర్లు సర్వే ప్రక్రియ లో ముమ్మరంగా పాల్గొనడం జరిగిందన్నారు. 10 మంది ఎన్యుమరేటర్‌కు ఒక సూపర్వైజర్ గా విధులు నిర్వహించారన్నారు. 178 మంది సూపర్వైజర్లు ఈ సర్వేలో పాల్గొన్నారన్నారు. ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించడం జరిగిందన్నారు.ఎన్యూమరేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం కచ్చితమైన సమాచారం సేకరించాలని,విధులలో అలసత్వం వహించకుండా సమగ్రకుటుంబ సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



దున్నే వారికే భూమి నినాదం నేటికీ కీలకమే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దున్నే వారికే భూమి నినాదం నేటికీ కీలకంగానే ఉంటుందని, ఉద్యమంలో ప్రతి ఘటన పోరాటం ప్రధాన అంశమేనని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్ధన్, మామిడాల భిక్షపతి అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో శనివారం చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సందర్భం పురస్కరించుకొని కమలమ్మ - జనార్ధన్ ఫంక్షన్‌హాల్‌లో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభకు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భారత విప్లవోద్యమంలో అశువులు బాసిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డితో పాటు, అనేకమంది కమ్యూనిస్టు విప్లవకారులకు రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో జనార్ధన్, భిక్షపతి మాట్లాడుతూ, ముళ్ళు,రాళ్ళు అవాంతరాలు, ఆటుపోట్లు,ఇబ్బందులు,అక్రమ అరెస్టులు,జైల్ జీవితం, నిర్బంధాలన్నింటిని ఎదుర్కొని దీర్ఘ కాలిక సాయుధ ప్రజా యుద్ధ పంథాలో జీవితాంతం కొనసాగడం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి లాంటి విప్లవ కారులకే సాధ్యమన్నారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐ కేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య, చిర బోయిన రాజయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మారజోడు సిద్దేశ్వర్, రాచకొండ ఉదయ్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు మామిడాల సోమయ్య కర్రె పాండరి, అన్ రెడ్డి బాల్ రెడ్డి,వగ్గు మల్లయ్య, పిన్నపురెడ్డి రాఘవరెడ్డి,చిర బోయిన కొమురయ్య, ఏనుగుల నరసమ్మ,ఇక్కిరి శ్రీనివాస్,వంగాల మధుసూదన్ రెడ్డి, చిర బోయిన బాలయ్య, వంగాల నర్సింహారెడ్డి, మోటే అంజయ్య, మామిడాల బాలమల్లేష్, కుర్రి సత్యనారాయణ, శికిలం వెంకటేష్ శికిలం కుమారస్వామి పంజాల మురళి కొంగర సాయిరాం, ఏనుగుల ఎల్లయ్య, ఏనుగుల ఉదయ్,గడ్డం యాదగిరి, పాల్గొన్నారు.



ఆలేరులో..

భూదాన్‌పోచంపల్లి: సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు పగడాల శివ మాట్లాడుతూ భారతదేశంలో వర్గాలు లేని ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేస్తూ, అర్ధవలస, అర్థ భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్ళతో కూల్చివేయాలనే లక్ష్యంతో అనేకమంది ఈ దేశంలో పని చేశారన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో విక్రమ్ సార్ ,కట్ట నరసింహారెడ్డి ,ధర్మ విఠల్‌రెడ్డి, ఇక్కిరి ధర్మన్న, కటకం అంజన్న, ఏనుగుల మోహన్, యానాల మల్లారెడ్డి, పజ్జూరు కృష్ణారెడ్డి, పలాస భిక్షం, బూరుగు అంజన్న, వీరారెడ్డి, జెన్ను బాయ్ లాంటి అనేకమంది విప్లవ పార్టీలో కొనసాగుతూ విప్లవోద్యమంలో పనిచేస్తూ అమరులయ్యా రన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, బి.నగేష్ ,రాజేందర్, బిజ్జు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురంలోని శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం శ్రవణ నక్షత్రం శనివారం గోపాష్టమి పర్వ దినాన్ని పురస్కరించుకుని వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు ఆలయ వైస్‌చైర్మెన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు శ్రీ సౌమిత్రి రఘునాథ చార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

రేపటినుండి రాజపేటలో జోనల్ లెవెల్ క్రీడలు

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 11వ -14 వరకు జోనల్ లెవెల్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని జోనల్ ఆఫీసర్ సంధ్యారాణి, ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో నిర్వహించే 9 రకాల క్రీడా పోటీల్లో 13 పాఠశాలల నుండి 1,105 మంది విద్యార్థులు పాల్గొం టారని జోనల్ ఆఫీసర్ ఎస్.విద్యారాణి, ప్రిన్సిపాల్ పి.సుధాకర్, క్రీడా సమన్వయకర్త జి. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు తెలిపారు.

10న, ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనాలు

నవతెలంగాణ-రాజపేట

ఈనెల 10వ తేదీన కాచారం కైలాసపురంలోని శ్రీ వాసవి అమ్మవారి ఆలయం వద్ద కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు ఐవీఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మెన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి తెలిపారు. శనివారం రాజాపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మండల ప్రధానకార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, మండల శాఖ అధ్యక్షులు ఉప్పల రమేష్‌లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శాలువాలతో సత్కరించారు. ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆయన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి ఐవీఎఫ్ వాణిజ్య సెల్ జిల్లా అధ్యక్షులు కుకటపు చంద్రశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు పోల శ్రీనివాస్ ల సహకారంతో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అంజయ్య స్వామిని ఉప్పల రమేష్, సిద్ధి లింగం సత్కరించారు.

నిధులు, ప్రజలు కడుతున్న పన్నులతో అభివృద్ధి

నవతెలంగాణ-భువనగిరి



కేంద్రం నిధులు, ప్రజలు కడుతున్న పన్నుల తోటే భువనగిరి పట్టణ అభివృద్ధి చెందుతుందని భువనగిరి 13వ వార్డ్ కౌన్సిలర్ కవిత నర్సింహాచారి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నీలంరమేష్ 13వ వార్డులో మున్సిపాలిటీ సంబంధించిన జనరల్ ఫండ్‌నిధులతో వార్డులో సుమారుగా రూ.5 లక్షల అంచనా వ్యయంతో కూడిన సీసీరోడ్డు నిర్మాణపనులను శనివారం ప్రారంభి ంచారు.ఈ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, బాలనర్సింహ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నేటి నుండి ఈ నెల 15 వ తేది వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శనివారం భువనగిరి ఎంపీ ఛామల కిరణ్ కుమార్‌రెడ్డికి హైదరా బాద్‌లోని ఆయన నివాసంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మోహన్‌బాబు తన సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు.పూలమాలలతో, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి.నరేష్ రెడ్డి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేద్దాం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కేంద్రంలోని పాలక ఎస్టేట్‌లో నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మాదిగలంతారాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ నాగరం అంజయ్య పిలుపునిచ్చారు.శనివారం భువనగిరి రహదారి బంగ్లాలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు.జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం ద్వారా జాతి ఐక్యతను చాటాలన్నారు.దీనికోసం గ్రామాల వారిగా తరలిరావాలని అన్నారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం, రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ తదితరులు అతిథులుగా హాజరవుతారన్నారు.ఈకార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, బండారు రవి వర్ధన్, ఈరపాక నర్సింహ, జనగాం పాండు, పడిగల ప్రదీప్ చిలకమారి గణేష్, కోళ్ల బిక్షపతి, కర్తల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, సిర్పంగ శివలింగం, నల్ల కృష్ణ, పాపట్ల నరహరి, కోళ్ల జాంగిర్ పాల్గొన్నారు.

చంపేస్తారా? తొక్కేస్తారా? నరికేస్తారా?... ఇదేనా ప్రజా పాలన?

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-భువనగిరి

పనుల గురించి ఎన్నో కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి పనులను అడ్డుకునే వారిని చంపేస్తారా? నరికేస్తారా? ఇది ప్రజాపాలనా అని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రశ్నించారు. ఈమేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.నిర్బంధాల నడుమ మీరు రాష్ట్ర పాలన ఎలా ఉందో మీ పార్టీ కార్యకర్తలు చేత పోలింగ్ చేయించుకోండని పలికారు. ప్రజలను చంపి రాష్ట్ర పాలన చేస్తారని ప్రశ్నించారు. మీకు అనుకూలంగా ఎన్ని ఓట్లు పడతాయో తెలుసుకోండి. మీ పార్టీ కార్యకర్తలే మీ మాటల్ని అసహ్యించుకుంటున్నారు. దుఃఖిస్తున్నారని తెలిపారు. ప్రజలకి ముఖం చూపించలేక ఆత్మనూనయతా భావానికి లోనవుతున్నారన్నారు.మీకోసం పనిచేసిన కార్యకర్తలను బాధపెట్టొద్దన్నారు. మీ అహంకారపూరితమైనభాష, తెలంగాణ ప్రజలు సిగ్గుపడే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా భాష మార్చుకుని తెలంగాణ బాగుపడే పనులు చేయలని కోరారు. కేసీఆర్‌ను ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఇదే ఒరవడి కొనసాగితే హైదరాబాదు కాదు.. తెలంగాణలో ఎక్కడ కూడా తిరగలేని పరిస్థితి మీకు ఎదుర వుతుందన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ప్రభాకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా, ఆలేరు పట్టణానికి చెందిన అర్పిత నర్సింగ్‌హోమ్ నిర్వాహకులు, డాక్టర్ ప్రభాకర్ శనివారం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఖాళి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అశోక్ సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపా ధ్యక్షులుగా డాక్టర్ ఇందిరా, కార్యదర్శిగా డాక్టర్ కృష్ణ చైతన్య, సహకార దర్శిక డాక్టర్ రాజ్‌కుమార్, కోశాధికారిగా డాక్టర్ కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా డాక్టర్ సుమంత్ ఎన్నికయ్యారు.అనంతరం నూతన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ విజయభార్గవ్, డాక్టర్ అజయ్ కుమార్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి డాక్టర్ కళ్యాణ్, డాక్టర్. నవీద్, డాక్టర్. తహెరా,డాక్టర్ మహిత, డాక్టర్ కరణ్, డా. జమీమా,డాక్టర్ అనిల్‌రెడ్డి డాక్టర్ పాండు డాక్టర్ కిరణ్మయి , డాక్టర్ సురేష్ డాక్టర్, డాక్టర్. ద్విజా, డాక్టర్.మధు తదితరులు పాల్గొన్నారు.



యువత ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-చండూరు

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్ జి.వెంకటేశం అన్నారు. శనివాం మండలంలోని బంగారిగడ్డ లోని 207 , గుండ్రపల్లి లోని 210,211 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఎళ్లు నిండి, ఓటు హక్కు లేని వారు ఫామ్- 6 , ఓటు ఉన్నవారు ఏమైన తప్పులు ఉంటే సరిచేసుకోవాడానికి ఫామ్- 8 నింపి మీ గ్రామంలోని బిఎల్ఎలకు 10వ తేది లోగా అందజేయాలన్నారు. అదే విధంగా కొత్త ఓటర్ లిస్టును అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయల్లో అందుబాటులో ఉన్నాయని, దానిలో మీ ఓటు ఉందో లేదో ఒక సారి చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ దశరథ, బిఎల్వోలు భాగ్యలక్ష్మిసుహాసిని.పార్వతమ్మ, పుష్పావేణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

బహద్దూర్ కుటుంబానికి ఎంపీ రఘువీర్‌రెడ్డి ఆర్థికసాయం

నవతెలంగాణ-హాలియా



శుక్రవారం త్రిపురారం దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించిన హాలియా పట్టణానికి చెందిన గురుక బహదూర్ కుటుంబానికి శనివారం కేజేఆర్ సోషల్ ఫౌండేషన్ తరపున రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని కుందూరు రఘువీర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు రాజా రమేష్ ద్వారా ఆ కుటుంబానికి అందించారు. అదేవిధంగా ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు తో పాటు మృతుని పిల్లలకు ఉన్నత చదువులకు భరోసా ఇచ్చారు. కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎల్లవేళలా ముందు ఉంటామని తెలిపారు.

హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని..
ఇంటింటి సర్వే ప్రారంభించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లాలో తీసుకున్న చర్యలు గురించి వివరించారు.

ఎర్రజెండా పోరాటాలే సమస్యలకు పరిష్కారం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



ఎర్రజెండా పోరాటాలే సమస్యలకు పరిష్కారమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో ఆ పార్టీ మండల 8వ మహాసభకు యానాల సుశీల ,నందిపాటి మట్టయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కూడా తన విధానాలను మార్చుకోలేదన్నారు.బీజేపీ ప్రభుత్వం కులం పేరు మీద మతం పేరు మీద ప్రజల ఐక్యతను భూగం కలిగిస్తుందని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు సంపదన దోచిపెడుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం రంగం సంస్థలను నిర్వహిచేస్తూ ప్రయివేట్‌పరం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్నే రాజ్యాంగంగా చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు.బీజేపీ మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా లౌకిక,ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి సీపీఐ(ఎం) బలమైన పోరాటం చేస్తుందన్నారు. కవులు, కళాకారులు, మేధావులను నిర్మంధిస్తూ ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఒక ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు తప్ప ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఖజాన ఖాళీ చేసిండు కేసీఆర్ అని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి హామీలు ఇచ్చినప్పుడు ఆవిషయం తెలియదా అని ప్రశ్నించారు.మూసీప్రక్షాళనకు రూ.లక్షన్నర కోట్లు ఎక్కడివన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరపు పాండు,పోరేపల్లి శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, అనంత ప్రకాష్, బ్రహ్మం కె.నగేశ్, వట్టెపు సైదులు, మండలకార్యదర్శులు ఎస్‌కె.యాకుబ్‌హుస్సేన్, రాచమల్ల రామస్వామి, తుమ్మల సైదయ్య, అంబటి భిక్షం పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

- పంచాయతీరాజ్, గ్రామీణశాఖ కమిషనర్ అనితా రామచంద్రన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్,వలిగొండ

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు, సిబ్బంది అంకిత భావంతో సర్వే పూర్తి చేయాలని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనితా రామచంద్రన్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని సంజీవ్‌నగర్, వలిగొండ మండలంలోని మందాపురంలో సామాజిక,ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే ప్రక్రియలు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందుకెళ్లాలన్నారు.సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వే పై ప్రజల్లో ఏమైనా సందేహాలుంటే తక్షణమే నివృత్తి చేయాలన్నారు.ఇచ్చిన ప్రొఫార్మాలో సమాచారాన్ని క్రోడీకరించాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని ప్రజలను కోరారు. అనంతరం వలిగొండ మండలంలోని మందాపురంలో ఐకేపీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరగాలని అధికారులకు సూచనలు చేశారు. ఎక్కడ కూడా


భువనగిరిలో...

ఎలాంటి ఇబ్బందులు తల ఎత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగిందని, ఎన్ని ట్యాబ్ ఎంట్రీలు, పూర్తయ్యాయని, రిజిస్టర్లను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలును వేగవంత చేయాలని, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించి, సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుంజులరెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, వలిగొండ ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌ఐ కర్నాకర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గీత కార్మికుల ఉపాధి కోసం చర్యలు తీసుకోవాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి ఐదు లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని, వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కల్లు గీత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ తెలిపారు.శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయం వద్ద నిర్వహించిన ఆ సంఘం ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ పంపిణీచేయాలన్నారు.సహజ మరణం పొందిన కల్లుగీత కార్మికునికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చేలా గీతన్న భీమా పథకాన్ని అమలుచేయాలని, ప్రతి గీత కార్మకుని కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఎనిమిది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని, అందుకు సంబంధించిన మిషనరీని నిర్మాణం చేశారన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన భవనం, మిషనరీ నేడు పడావు పడి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి, కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వి.వెంకటనర్సయ్య, జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, చౌటుప్పల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, నాయకులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, ఉష్కాగుల రమేశ్‌గౌడ్, తొర్పునూరి మల్లేశ్, బాబు, చెవగోని వెంకటేశ్, రాజపేట అశోక్, ఉడుగు మల్లేశ్, పాలకుర్ల స్వామి, కాసుల వెంకటేశం, వర్కాల రవి, బొంగు రమేశ్, మొగుదాల రాములు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మండలకార్యదర్శిగా గుంజవెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సీపీఐ(ఎం) పెన్‌పహాడ్ మండల కార్యదర్శిగా గుంజ వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు.మండలపరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన ఆయన ఎందరో నాయకులు స్వలభాల కోసం ఎన్నో పార్టీలు మారినా నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడిన వ్యక్తికి మండల కార్యదర్శి పదవి దక్కడం గొప్ప విషయమన్నారు.గుంజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మిక, కర్షక, రైతుల సమస్యలపై తన గళం వినిపిస్తానని, వారి తరపున పోరాటాలు చేస్తానని తెలిపారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నకిరేకల్



సీపీఐ(ఎం) నకిరేకల్ పట్టణ కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఒంటెపాక వెంకటేశ్వర్లు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బహు రోజు ఇందిర, సాకుంట్ల నరసింహ, వంటపాక కృష్ణ, చెన్న బోయిన నాగమణి, తడిసిన శ్రీనివాస్ రెడ్డి, ఏర్పుల తాజేశ్వర్, గింజల లక్ష్మి, పాల్వాయి నరసింహ, గురుజ స్వరూప, బాతుక సైదులు, సరికొండ శివ, ఆదిమల్ల ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రజా పరాటం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మహాసభలో తీర్మానాలు ఇవే

ఈ మహాసభలో పట్టణంలో అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికుల అడ్డాల వద్ద సదుపాయాలు కల్పించాలని, పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ అమలు చేయాలని, అసంపూర్తిగా ఉన్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని, మెయిన్ సెంటర్ లో రింగురోడ్డును నిర్మించాలని, పట్టణంలోని ఆయా వీధులలో మురికి కాలువలు, వీధిలైట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని తీర్మానించారు.

బొబ్బలి దంపతుల చిత్రపటాలకు నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బొబ్బలి నరసింహారెడ్డి, సతీమణి బొబ్బలి సరోజిని చిత్రపటాలకు శనివారం దశదినకర్మ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడిగా, న్యాయవాదిగా ఎన్నో సేవలు అందించాలని కొనియాడారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆత్మబంధు కార్యక్రమంతో సాయం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని బెట్టేల తండా రాత్లావత్‌రాములు, తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం పోలేపల్లి చిన్న సైదయ్య,త్రిపురారం మండలం బెజ్జికల్ రాగి రావులమ్మ, మాటూరుకు చెందిన ధనావత్ మాలిక్ విరంతా అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్; శ్రీ వైష్ణవి కన్‌స్ట్రక్షన్స్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున 400 వందల భోజనాలు ఉచితంగా పంపించారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సూచన ప్రకారం సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రభుత్వ సూచన ప్రకారం సమగ్ర స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు శనివారం పట్నంలోని మున్సిపల్ పరిధిలో 18 వ వార్డులో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు జిల్లాలో మూడు లక్షలా50 వేల గృహ యజమానులు ఉన్నారని, 2698 మంది ఎన్యుమలెటర్లు సర్వేలో వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం సూచించిన విధంగా నమూనా ప్రకారం కచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు.విధులలో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు.ప్రభుత్వ సూచన ప్రకారం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.18వ వార్డులో కొండలరావు ఉదయలక్ష్మి ఇంట్లో జరుగుతున్న సర్వేను పరిశీలించి కలెక్టర్ స్వయంగా ఫారంలో వివరాలను నమోదు చేసి చూపించారు.ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు సర్వే చేసిన అనంతరం రికార్డులను జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాలలో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. మార్పులు చేర్పుల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.తొమ్మిది పది తేదీలలో కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారన్నారు. ఫామ్ 6, ఏడు పూర్తి చేసి అందజేయాల్స అందజేయాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం దొడ్డి కొమురయ్య భవన్లో మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని,వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారాయన్నారు. ఆర్థిక అసమానతలు పెరిగి నిరుద్యోగం, అవినీతి , ధరలు విలయతాండం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర రాక చేసిన అప్పులు తీర్చలేక రైతన్న ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, అర్హులైన వారందరికీ రైతు భరోసా, రైతు బీమా చేయాలని, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు 12000, మహిళలకు 2500 చెల్లించాలని, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ కార్పొరేషన్లకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహాసభల జయప్రదం కోసం నల్గొండ పట్టణంలో ఇంటింటికి సీపీఐ(ఎం) విరాళాల సేకరణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, పాక లింగయ్య ,గంజి నాగరాజు, గుండాల నరేష్, శాఖ సభ్యులు బుచ్చి రాములు, యోగానందం, భద్రయ్య, ఆంజనేయులు, గిరిబాబు సైదులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-చండూరు



మిర్యాలగూడలో జరిగే 21వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మాజీ మండల కార్యదర్శి బొట్టు శివకుమార్ శనివారం గట్టుప్పల్ మండలంలోని తేరట్‌పల్లి గ్రామంలో మిర్యాలగూడలో జరిగే మహాసభ సభ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దీవాలి తీయించాయన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న బీజేపీ పభుత్వం అంబానీ ఆదోని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆచ్చిన శ్రీనివాసులు, వల్లూరి శ్రీశైలం, బిజిలి రాములు, గిరి భిక్షం, గిరి వెంకటేష్, పబ్బు లింగస్వామి, పబ్బు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేతోనే సామాజికన్యాయం సాధ్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి



సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీన వర్గాలు,సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయపరంగా అభివృద్ధి చెందుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల గణన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం చేపట్టిందన్నారు. నెల రోజుల లోపే ఈ సర్వే పూర్తికానున్నట్లు తెలిపారు.29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ను నియమించి కుల గణన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో 55 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నలను ఎన్యుమరేటర్లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా కులగనలతో పాటు ఆయా కుటుంబాల సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో కులాలవారీగా, మతాలవారీగా, కుటుంబాల ఆర్థిక, రాజకీయ, సామాజిక, స్థితిగతులను ప్రభుత్వం తెలుసుకుని వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానంద్ ,ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ,మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న గ్రామ అధ్యక్షులు కుంచాల ప్రవీణ్ రెడ్డి ,దాయం ఝాన్సీ రెడ్డి, కొండ రాజు పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్ ,అంగన్వాడీ టీచర్లు మాధవి, మంగమ్మ, ఉమ, కళమ్మ భాగ్యమ్మ కారోబార్ అనిల్, స్థానిక ఉపాధ్యాయుడు పాలబిందెల మహేష్ పాల్గొన్నారు.

జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు ఏర్పాట్ల పరిశీలన

- ఈనెల 11 నుంచి 14 వరకు నిర్వహణ
- జోనల్‌అధికారి విద్యా రాణి

నవతెలంగాణ-కోదాడరూరల్



జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను జోనల్ అధికారి విద్యారాణి శనివారం పరిశీలించారు.ఆటస్థలాన్ని, క్రీడల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. పేరెంట్స్ కూడా క్రీడల నిర్వహణకు సంబంధించి ఆట స్థలాన్ని తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ పదవ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ఈనెల 11 నుంచి 14 వరకు నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు.నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాలోని గురుకుల పాఠశాలల విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. 9 పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటనున్నారు.వాలీబాల్, కబడ్డీ, కోకో తదితర పోటీలతోపాటు స్పోర్ట్స్ కూడా నిర్వహించనున్నారన్నారు.9 పాఠశాలల నుండి 765 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారుని తెలిపారు.తహసీల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఆర్ ఐ గోపాలకృష్ణ తదితరులు క్రీడల నిర్వహణకు సంబంధించి వివరాలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణిని అడిగి తెలుసుకున్నారు. ఈనెల 11న జోనల్ మీట్ ప్రారంభం కానుంది. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఎన్ ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తదితరులు జోనల్ మీట్‌ను ప్రారంభించనున్నారు. అందరికీ ఆహ్వానాలను పంపినట్లు, క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు కేటాయించిన పనులు పూర్తిచేసే పనుల్లో ఉన్నారు. ఈనెల 14న క్రీడల ముగింపు ఉంటుంది.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.

రాచకొండను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపల్లి బాలకృష్ణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాచకొండ పర్యాటకప్రాంతంగా ప్రకటించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపల్లి బాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో దొంతగోని అమరేందర్ అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు.రాచకొండ పురాతన చరిత్రకు నిలయమన్నారు.అప్పటి రాచకొండపట్టణంలో రాజులు నిర్మించిన పురాతన దేవాలయాలు అద్భుతమన్నారు.శిథిలావస్థకు చేరిన శిల్పకళాఖండాలను పునర్నిర్మాణాలు చేపట్టాలన్నారు.గత ముఖ్యమంత్రి రాచకొండను పర్యాటక,ఫిలిం ఇండస్ట్రీగా తీర్చేదిద్దుతానని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రాచకొండలు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు,సుర్వి కిరణ్,మండల నాయకులు గాజుల మహేష్,ముప్పిడి శ్రీకాంత్,సుక్క స్వామి,ముప్పిడి వెంకటేష్,చెరుకు వెంకటేష్,సుర్వి మహేందర్,మల్లెపెల్లి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.



20 మందితో శ్రీశైలం బయల్దేరిన లాంచీ

నవతెలంగాణ- నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం కు కృష్ణా నదిలో శనివారం120 మంది పర్యాటకులతో బయలుదేరింది. ఉదయం 10 గంటలకు బయలుదేరిన లా%శీ%చీ సాయంత్రం నాలుగు గంటలకు శ్రీశైలం చేరుకుంది . ఈనెల 2వ తేదీ నుండి సాగర్ నుండి శ్రీశైలానికి లాం చీ ప్రయాణాన్ని తెలంగాణ టూరిజం ప్రారంభించిన సంగతి తెలిసిందే. సాగర్ నుండి శ్రీశైలం లాంచీ ప్రయాణానికి పర్యాటకుల నుండి మంచి స్పందన వస్తుందని టూరిజం అధికారులు తెలిపారు సుమారు 40 మంది పర్యాటకులు ఉంటే ఏ రోజైనా శ్రీశైలానికి లాంచి ట్రిప్పు వేస్తామని తెలిపారు.

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో 18 ఏండ్లునిండిన ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా ఓటరు గా నమోదు చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.శనివారం స్థానిక 44వ వార్డు లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. 1 జనవరి 2025 వరకు 18 ఏండ్లు నిండిన యువత కొత్త ఓటరు గా నమోదు చేసుకోవచ్చుని తెలిపారు.కాంగ్రెసు పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ 9,10 తారీకు లలో స్థానిక సిద్ధార్థ స్కూల్ యందు బిఎల్ఓ లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటర్లు చిరునామా మార్పు, జాబితా లో ఇంటి పేరు, ఇతర సవరణ లు చేయించుకోవచ్చని వివరించారు.ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని వార్డు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,అరై శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ కపిల్, బిఎల్ఓ లు పద్మ, శ్యామల ,వార్డు ప్రతినిధులు ఇస్రర్ , నరేంద్రుని శ్రీధర్, మన్సూర్ ,తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు .శనివారం నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ, హైదర్ ఖాన్ గూడా కాలనీలలో పర్యటించి ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పర్యవేక్షించారు.ముందుగా శ్రీనగర్ కాలనీకి వెళ్లి అక్కడ ఎన్యుమరేటర్ తో పాటు గృహ యజమానితో వివరాల నమోదును పరిశీలించారు. సర్వే ఎందుకోసం నిర్వహిస్తున్నారని గృహ యజమానిని అడిగారు. అనంతరం హైదర్ ఖాన్ గూడ వెళ్లి అక్కడ జరుగుతున్న సర్వే ను పరిశీలించారు.ఈ సర్వే వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదని ,సర్వే సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అందువల్ల సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని ఆమె కోరారు. సర్వే ఫారంలో తప్పులు లేకుండా ప్రభుత్వం సరఫరా చేసిన బుక్లెట్ సహకారంతో అన్ని కాలంస్ జాగ్రత్తగా పూరించాలని ఆమె ఎన్యుమరేటర్లకు సూచించారు.సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా బలవంతంగా ఎవరు వివరాలు కోరడం లేదని, అందువల్లప్రజలు స్వచ్ఛందంగా పూర్తి వివరాలను సమర్పించాలని ఆమె చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే కు సంబంధించిన వివరాల పై ఎవరు ఎలాంటి ఓటిపి పంపించడం జరిగదని,అలాగే లింకులు సైతం పంపరని, అందువల్ల ప్రజలు లింకులు, ఓటీపీకి సంబంధించి ఎలాంటి భయాందోళనలు, సందేహాలు పెట్టుకోవద్దన్నారు. పూర్తి స్థాయిలో సర్వే వివరాలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని,సర్వే ఫారాలు భద్రతలో ప్రభుత్వ ఆధీనంలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే కుటుంబ యజమానులు సమగ్ర సర్వే కుటుంబ ఫారం పై పూర్తి సంతకం చేయాల్సిన అవసరం లేదని, కేవలం పొడి సంతకం చేసినా సరిపోతుందని స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

నందనంలో నీరాకేంద్రం పనులు పూర్తిచేసి త్వరగా ప్రారంభించాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలం నందనం గ్రామంలో నీరా కేంద్రం పనులు పూర్తి చేసి త్వరగా ప్రారంభించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, వి.వెంకట నర్సయ్యలు డిమాండ్ చేశారు. శనివారం వారు నీరా ప్రాజెక్టు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో గత ప్రభుత్వ హయాంలో నీరాప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రూ. 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, బిల్డింగ్ నిర్మాణం పూర్తయ్యిందన్నారు.అందుకు సంబంధించిన మిషనరీ నిర్మాణం చేశారన్నారు. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన భవనం, మిషనరీ నేడు నిరుపయోగంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఇక్కడ ఐదెకరాల టాడి కార్పొరేషన్‌కు సంబంధించిన భూమి ఉన్నదని, విస్తారంగా తాటి, ఈతచెట్లు ఉన్నాయన్నారు. దీని మిగతా పనుల కోసం తగిన బడ్జెట్ కేటాయించి టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని కోరారు. నీరా, తాటి ఈత అనుబంధ ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయనీ, హైదరాబాదు నెక్లెస్ రోడ్‌లోని నీరా కేఫ్‌కు, వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరాను బాటిలింగ్ చేసి పంపిణీ చేయవచ్చనారు. బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకొని పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కల్లుగీత సొసైటీ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

వరి కొనుగోలుకేంద్రాలను జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేశాం

- కలెక్టర్ హనుమంతరావు



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం మండలపరిధిలోని గోస్కొండ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.అదనంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి 52 కుప్పలు ఉండగా 8 ధాన్యం కుప్పలుమాత్రమే తేమశాతం కలిగి ఉన్నాయన్నారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని మోసపోవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైస్ మిల్లర్ల వద్ద అధికారిని, కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారిని, ట్రాన్స్‌పోర్టు ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు కొనుగోలు సజావుగా జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఆర్ఐ వెంకటరెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఐకేపీ కేంద్రాలలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ మండలం జి.చెన్నారం గ్రామంలో ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు. ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు చేయాలని రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకెపి కేంద్రం వద్ద వడ్లు పోసి నేటికీ రెండు నెలలు కావస్తున్న అధికారులు సందర్శించి వదిలేస్తున్నారు తప్ప కొనుగోలు ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. చుట్టుపట్టు గ్రామాలలో కొనుగోలు ప్రారంభించి మేజర్ గ్రామమైన జి చెన్నారం గ్రామంలో కొనుగోలు నేటికీ ప్రారంభించిన ఇప్పటికే రెండు దఫాలుగా అకాల వర్షాలతో వడ్లు తడిసి ఆరబెట్టడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని, ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఉప్పునూతల శ్రీను, జిల్లెపల్లి అంజయ్య, మారగోని అంజయ్య, ఉప్పునూతల ఎర్రయ్య,నేతల పాగ్రాజు,రవి ఐకేపీ సంతకాల సేకరణ రవి, ఫోన్ టాపింగ్ అశోక్, నర్సిరెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-డిండి



నిత్యం కరువు కాటకాలకు గురవుతున్న మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించుటకు సంబంధిత ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం డిండి మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ 8వ మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం మూలంగా దేవరకొండ, మునుగోడు ప్రాంతాలలోని భూములన్నీ సాగునీరు లేక బీడుగా పడావుబడి ఉన్నాయన్నారు. ఈ రెండు ప్రాంతాల్లోని ప్రజలు ఫ్లోరైడ్ మూలంగా అంగవైకల్యంతో, అనారోగ్యంతో జీవనం గడుపుతున్నారని అన్నారు. పనులు లేక ఈ ప్రాంతంలోని పేదలు, కూలీలు బతుకుతెరువు కోసం వలస బాట పడుతున్నారన్నారు.డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలని డిమాండ్ చేశారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఎర్రజెండాను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ఎగురవేశారు. అనంతరం ఏడుగురితో మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల కార్యదర్శిగా బి.నిరంజన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య రైతు సంఘం జిల్లా నాయకులు బి.లింగయ్య, మండల నాయకులు బుషిపాక నిరంజన్, ఆలేటి లాలయ్య, కూర పార్వతమ్మ ,నల్ల మంజుల, నల్ల భారతమ్మ, యాదగిరి, ఎత్తపు బాలయ్య, బి. బాలయ్య, ఎ.బక్కయ్య, చిన్న నిరంజన్, మల్లయ్య, జి.జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రాక్షాళన పాదయాత్ర అట్టర్‌ప్లాప్

- ఎక్కడికక్కడ అరెస్టు చేయించి ప్రజల నోళ్లు మూయించిన రేవంత్

నవతెలంగాణ -క్లాక్‌టవర్



ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాళన పాదయాత్ర అంటూ చేసిన పాదయాత్ర ఘోరంగా అట్టర్‌ప్లాప్ అయ్యిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నల్లగొండజిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది మంది పోలీసులను మొహరించి బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయించి, ప్రజల నోళ్ల ముయించారన్నారు. వేలాది మంది సభ కు వస్తారని ఆశించి.. పట్టుమని 5000 మంది కూడా రాని సభలో ఫ్రస్టేషన్‌తో కోమటిరెడ్డి వెంకటరెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడన్నారు..తెలంగాణ జాతిపితగా ప్రజలు ఆరాధించే కేసీఆర్‌ను నోటికి వచ్చినట్టు మట్లాడారన్నారు. 'నువు కేసీఆర్ సమాధానం చెప్పాలని మాటిమాటికీ అంటున్నావు కదా.. కేటీఆర్ ,హరీశ్‌రావులకే సమాధానం చెప్పలేని నువ్వు... కేసీఆర్ స్థాయి నీది కాదు అని అన్నారు.

జెడ్పీ మాజీ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాదులో హైడ్రా అలజడి నుండి ప్రజలను పక్క దారి పట్టించడానికి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే మూసీ ప్రక్షాళన పాదయాత్ర అని అన్నారు. మధ్యలో ఎక్కడో రెండు కిలోమీటర్లు నడవడటం కాదు మూసీ ప్రారంభం నుంచి అంతం వరకు పాదయాత్ర చేయాలన్నారు. మా కేటీఆర్, హరీశ్‌రావుతో కలిసి పోలీసుల ప్రమేయం లేకుండా పాదయాత్రలో పాల్గొనాలని... అప్పుడు ప్రజల వైఖరింటో మీకు అర్థమవుతుందని అని అన్నారు.

నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల కోసం.. తన ప్రాణాన్నే పణంగా పెట్టిన కేసీఆర్ తో 'నీకు పోలికాని.. కెసిఆర్ మాట ఎత్తే అర్హత నీకు లేదు'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించారు. 60 ఏళ్ల ఈ రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ పాపమే మూసీ. ఈనాటి దుస్థితి కారణమన్నారు. గత పదిఏళ్లగా కేసీఆర్ మూసీ ప్రక్షాళన కోసం చేసిన అభివృద్ధి నేడు.. మూసీ పరిసర ప్రాంతాల భూములు సస్యశ్యామలంగా పండుతున్నాయన్నారు. ఇక నల్గొండ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన తమ్ముడికి ఎక్కడ మంత్రి పదవి వచ్చి.. తనపదవి ఎక్కడ ఊడిపోతుందో అని భయంతో ముఖ్యమంత్రి మెప్పుకోసం తండ్రి లాంటి కేసీఆర్ పై దారుణంగా మాట్లాడుతున్నాడన్నారు. ఇదే వెంకట్రెడ్డి గతంలో భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు కేసీఆర్ ఈ రాష్ట్రానికి దిక్సూచని గొప్పగా పొగిడి, నేడు తన పదవి కాపాడుకోవడం కోసం నోటికి వచ్చినట్లు బూతులు తిడుతున్నాడని అన్నారు. ముందు మీరిచ్చిన 6 గ్యారెంటీ ల సంగతి ఎంటో ప్రజలకు తెలియచేయాలని వాటి అమలు చేసి చూపించాలని.. లేకుంటే ప్రజలు మిమ్ములను రోడ్ల మీద కూడా రానివ్వరని అన్నారు. ఈ సమావేశంలో నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా,నకిరేకల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి.. పట్టణ పార్టీ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, కనగల్ పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, మాజీ ఎంపిటిసి సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు కొండూరు శంకర్, కడారి కృష్ణయ్య, విద్యార్థి నాయకులు కట్ట శీను, బొమ్మరబోయిన నాగార్జున, గంజి రాజేందర్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు

అమర వీరులకు నివాళులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆద్వర్యంలో అమరవీరుల స్థూపాల దగ్గర జండా ఎగరవేసి కొవ్వొత్తులతో నివాళులర్పించి అమరవీరులకు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల సైదులు, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు మాట్లాడుతూ ప్రతిఘటన ఉద్యమా నేతలు 1975 నవంబర్ 5న నీలం రామచంద్రయ్య తో పాటు ముగ్గురి కామ్రేడ్స్ ను ఎమర్జెన్సీ బూటకం ఎన్‌కౌంటర్ తో కాల్చి చంపారని, పొట్ల రామ నరసయ్యను నవంబర్ మాసంలోనే బూటకు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారని,. ప్రతిఘటన ఉద్యమ నేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 1984 నవంబర్ 9న అనారోగ్యంతో పశ్చిమబెంగాల్లో అమరత్వం పొందారని తెలిపారు. . అమరవీరుల బాటలో ప్రయాణించాలని ఈ నెల 9 వరకు గ్రామ గ్రామాన ఊరేగింపులో గ్రూప్ సమావేశాలు బహిరంగ సభలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జిలేరు, గ్రామ కార్యదర్శి సుదగాని వెంకన్న, ఎర్రయ్య, రమేష్, రవి,శ్రీశైలం, లింగయ్య, ఇబ్రహీం, ఎస్.కె ముజీమ్ భాయ్,మల్లారెడ్డి, ఇబ్రహీం, మసూదన్ రెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మరో వారం రోజుల్లో ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి



నవతెలంగాణ-చిలుకూరు

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఇంటింటి సర్వేను మరో వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శనివారం చిలుకూరు మండలంలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే పరిశీలన చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 2698 మంది ఎన్యుమారేటర్లు సర్వేలో పాల్గొన్నారు మరో వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎన్యుమారేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తారు అందుకు పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాబోవు శనివారం. ఆదివారం సెలవుదినమైనప్పటికీ విధిగా బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన కలెక్టర్ ఒక్కొక్క ఇంటికి ఎంత సమయం పడుతుంది ఏమేమి వివరాలు అడుగుతున్నారనే అనే వివరాలను ఎన్యుమరేటర్ మల్లం ఝాన్సీరాణిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సర్వేను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఓటర్ నమోదు కోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు.అర్హత కలిగిన నూతన ఓటర్ల వద్ద 6ఏ ఫామ్ తీసుకోవాలని, మరణించిన వారిని తొలగించాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో గిరిబాబు, తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీఓ జగదీష్,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఓ అశోక్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య, గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ మెమో పోయినది

నేను అనగా సుంకర శశాంక్ తండ్రి చంద్రయ్య R/o: విజయ రాఘవ పురం గ్రామం మునగాల మండలం సూర్యాపేట జిల్లా నా యొక్క ఇంటర్మీడియట్ (ఇంటర్ మెమో నెంబర్. 2052301268) మరియు కొన్ని స్టడీ సర్టిఫికెట్స్ జిరాక్స్ కోసం తేదీ 08-11-2024 నాడు మునగాల మండల కేంద్రంలోని మేఘన జిరాక్స్ సెంటర్ నందు జిరాక్స్ తీసుకొని స్వగ్రామానికి ఆటోలో వెళుతుండగా నా సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.
మొబైల్ నెంబర్.6300208592

దేశాభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం

- చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే కేసులు సత్వర పరిష్కారం అవుతాయి
- జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి వి. శ్రీవాణి

నవతెలంగాణ-సూర్యాపేట



వ్యక్తి ఎదిగినప్పుడు సమాజం ఎదుగుతుందని సమాజం ఎదుగుదలతో దేశ అభివృద్ధి జరుగుతుందని అలాంటి అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి పి. శ్రీవాణి అన్నారు. శనివారం స్థానిక జెకె రెసిడెన్సీలో సీనియర్ న్యాయవాది కె.వి. రామలింగారెడ్డి ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చట్టాలపై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల పోరాటం రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. చట్టపరమైన మార్పులతో పాటు అభివృద్ధి చట్టాల మార్పుపై అవగాహన ఎంతో అవసరం అన్నారు. చట్టాలపై న్యాయవాదులకు పూర్తి అవగాహన ఉన్నప్పుడే కేసుకు సత్వర పరిష్కారం లభించి కక్షిదారులకు సరైన న్యాయం చేయగలుగుతారన్నారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని ఒకరి ద్వారా ఒకరు చర్చ జరుపుకున్నప్పుడే ఏ విషయమైనా అవగతం అవుతుందని పేర్కొన్నారు. కేసును స్వీకరించడమే కాకుండా ఆ కేసును ఎలా పరిష్కరించాలో తెలిసినప్పుడే కక్షిదారులకు సరైన న్యాయం లభిస్తుందన్నారు. ప్రతి న్యాయవాది తన చట్టాలు మార్పులపై అవగాహన పెంచుకోవాలనీ కోరారు. ముఖ్యంగా మహిళ న్యాయవాదులు ఈ అవగాహన సదస్సుకు రావడం ఆనందంగా ఉందని ప్రతి కార్యక్రమంలో మహిళ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.ఐఏఎల్ జాతీయ జనరల్ సెక్రటరీ బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో1947 పూర్వం ఆ తర్వాత తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో న్యాయవాదుల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. పేద ప్రజల రక్షణ కోసం ఐ ఏ ఎల్ పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్, కెవిఎల్, విద్యాసాగర్ రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర్ రావు, నాతి సవేందర్, బొమ్మగాని శ్రీనివాస్, తాళ్లపల్లి సత్యనారాయణ, తొగిటి మురళి, గుగులోతు రాజారాం, గుండ్రాల అశోక్, జటంగి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పిళ్లే, వి వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, అనంతల సందీప్ న్యాయవాదులు పాల్గొన్నారు.



కుల గణన సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామెల్

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలం పెర్క కొండారం గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వేను స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు పూర్తి చేయాలని సమర్థవంతంగా సర్వేను నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాన్య నాయక్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ,తహసిల్దార్ యాదగిరి, రాములు, పీఏసీఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి ,చింత ధనంజయ ,భూపతి వెంకన్న గుని వెంకటయ్య , వేముల గోపీనాథ్ , తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

పోస్ట్ ఆఫీస్ ద్వారా రూ. 750కి రూ.15 లక్షల ప్రమాద బీమా పోస్టల్ ఇన్సూరెన్స్‌ను ప్రతి కార్మికుడు సద్వినియోపరుచుకోవాలని మార్కెట్ మాజీ చైర్మెన్ కాటం వెంకటేశం తెలిపారు. శనివారం మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ వారు ఏర్పాటు చేసిన ప్రమాద బీమా కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ ట్రాక్టర్ యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ కార్డులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో గంటల రవీందర్‌రెడ్డి జక్కల్లి మల్లేష్ తోటకూరి బాలమల్లు పోస్టల్ అధికారులు అంతటి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను సమర్థవంతంగా చేయాలి

నవతెలంగాణ-మునగాల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి,జిల్లా ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి శిరీష తెలిపారు.శనివారం మునగాల రైతు వేదికలో సర్వే నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి 22 గ్రామపంచాయతీలలో సర్వే ప్రారంభమైందని చెప్పారు.2011 సెన్సస్ ప్రకారంగా ఉన్న 86ఇబి లలో 12 858 ఇండ్లకు కుటుంబాల వివరాలు తీసుకోగా ప్రస్తుత లెక్కల ప్రకారం సుమారు 15472 కుటుంబాలు గణాంకం లోకి వచ్చాయన్నారు.వాటిని ప్రస్తుతానికి 110 ఎన్యుమరేటర్లు 11 మంది సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు.సర్వేకు మండల ప్రజలు అధికారులు,అనధికారులు, రాజకీయ నాయకులు అంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్‌దయాల్, మండల పంచాయతీ అధికారి దార శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారపరాజు రామారావు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా సర్వీస్ రోడ్డు

నవతెలంగాణ-బీబీనగర్

మండల పరిధిలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద నుండి హైదరాబాద్ వైపు వెళ్లే సర్వీస్ రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారింది.గత ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు ఏపుగా పెరిగి సర్వీస్ రోడ్డుపై వాహనదారులకు ప్రమాదకరంగా మారిపోయాయి. టోల్‌ప్లాజా నుండి బీబీనగర్ పోలీస్ స్టేషన్ వైపు వచ్చే రోడ్డు సగానికి పైగా చెట్లకొమ్మలతో అడ్డంగా ఉన్నాయి. ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ఉండడంతో వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. ఏ సమయాన ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందని భయాందోళనలో వాహనదారులు ఉన్నారు.టోల్‌ప్లాజా నిర్వాహకులు, సంబంధిత అధికారులు వెంటనే సర్వీస్ రోడ్డుపైకి వచ్చిన చెట్లకొమ్మలను తొలగించి రోడ్డును పూర్తిస్థాయిలో ఉపయోగించుకునే విధంగా పనులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు, లేనిచో రాత్రి సమయంలో ప్రమాదం ఉంచి ఉందని వాహనదారులు తెలిపారు.

కార్మికుల జీతాలు చెల్లించాలని నిరసన

నవతెలంగాణ-కోదాడటౌన్

మూడేండ్ల నుండి కోదాడ మున్సిపాలిటీలో 110 మంది కమాటీలు కొలువు చేసుకుంటూ కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారు.కానీ వారికి ఏ ప్రాతిపదికన కొలువులు కేటాయించారో తెలియని పరిస్థితి.గత ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారు.సంబంధిత అధికారులకు విన్నవించుకున్న వారికి జీతాలు రాకపోవడంతో శనివారం ఉదయం విధులకు వెళ్లకుండా మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కామాటీలు మాట్లాడుతూ మాకు వచ్చేదే నెలకు రూ.11,500 జీతం ఆ జీతం తోటి మా కుటుంబాన్ని పోషించుకుంటూ.. మా పిల్లలను చదివించుకోవడం మాకు ఎంతో ఇబ్బందిగా ఉందన్నారు. ఇంకా కొన్నాళ్ళకు మా బతుకులు మారుతాయని మేము పని చేస్తూ కోదాడ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం శ్రమిస్తున్నామన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మాకు జీతాలు వేయించి కాపాడాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : KODADA
O.S.NO. 110 OF 2024 (New)
O.S.NO. 89 OF 2014 (Old)

Between:
వెలిశాల వరలక్ష్మి ...Plaintiff
మరియు
నాగరాజప్ప మహేష్ మరియు 5గురు ఇతరులు ...Defendants

To
1. వెలిశాల శివజ్యోతి, భర్త నాగరాజప్ప మహేష్, వయస్సు: 47 సం.లు.
2. గాయత్రి నాగరాజప్ప, భర్త : హెచ్. ఎన్. ముద్ద వీరప్ప, వయస్సు: 56 సం.లు. వీరిరువురి నివాసం: C/o: పచ్చిపాల వెంకటేశ్వర్లు గారి ఇల్లు, బీసీ హాస్టల్ దగ్గర, శ్రీమన్నారాయణ కాలనీ, కోదాడ టౌన్ మరియు మండలం. సూర్యాపేట జిల్లా. (పై ఇరువురు ఈ దావాలో Def.No. 4&5).

ప్రకటన

ఇందు మూలముగా పై ఇరువురికి తెలియజేయునది ఏమనగా! పైన తెల్పిన వాది ఐన వెలిశాల వరలక్ష్మి గారు పై దావా మరియు I.A. NO. 36/2014 ను నాగరాజప్ప మహేష్‌పై సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు హుజూర్‌నగర్‌లో డిక్లరేషన్ దావా వేసినారు. పై కోర్టులో దావా పెండింగ్‌లో ఉండగా పై ప్రతివాదులతో పాటుగా మీరిరువురు కూడా చట్టవిరుద్ధమైన క్రయ విక్రయాలు జరిపిన కారణంగా వాది గారు పై దావాలో మిగతా నలుగురు ప్రతివాదులతో పాటుగా మీ ఇరువురిని కూడా 4వ, 5వ ప్రతివాదులుగా చేర్చినారు. అట్టి పై దావా జురిస్ డిక్షన్ కారణంగా సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు హుజూర్‌నగర్ నుంచి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు కోదాడకు బదిలీ అయినది. అట్టి కారణంగా వాదిగారు కోర్టు ఆర్డర్ ప్రకారం మీ ఇరువురికి లోగడ పై కోర్టునుంచి కోర్టు దావా సమన్లు, దావా కాపీలు ఎన్ని సార్లు పంపినప్పటికీ మీరు అట్టి కాపీలను తీసుకోకుండా మేనేజ్ చేస్తున్న కారణంగా కోర్టు ఉత్తర్వుల ప్రకారం అట్టి విషయాన్ని ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరు స్తున్నాము. కావునా మీరు ఇరువురు పై దావాలో మరియు I.A. లో తేదీ: 27-11-2024 న ఉదయం 10-00గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరుకాగలరు. లేని ఎడల కోర్టు వారు మీకు పరోక్షమున తీర్పు ప్రకటించెదరు.

(కోర్టు వారి అనుమతితో)

స్థలం: కోదాడ
తేదీ: 09-11-2024

ఇట్లు,
మంత్రిప్రగడ రాజారాం,
సాధు శరత్‌బాబు,
న్యాయవాదులు,
కోదాడ.
సెల్:9848410201.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డీఆర్‌డీఓ అప్పారావు అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్లో నమోదు చేయాలన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయన వెంట ఏటీఎం మల్లేష్ ఏ ఈ ఓ సత్యం తదితరులు ఉన్నారు.

వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎంబిబిఎస్‌కు అర్హత సాధించిన మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమిని శనివారం తుంగతుర్తి సర్కిల్ కార్యాలయంలో సిఐ శ్రీను నాయక్ అభినందించారు.తమ వంతు సహకారంగా వైద్య చదువుల ఖర్చులకోసం సర్కిల్ నుండి 22 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ దృఢనిశ్చయంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఎంబీబీఎస్ సీటు సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని విద్యార్థులు,యువకులు,గౌతమిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది సతీష్,అశోక్,నరేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

సర్వేనుసక్రమంగా నిర్వహించాలి

నవతెలంగాణ-మోతే

కుటుంబ కుల గణన సర్వే సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రాంబాబు సూచించారు శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన ఎనిమినేటర్స్ సూపర్వైజర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి సలహాలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంఘమిత్ర ఏవో అరుణ ఆ రైలు మన్నూరెల్లి నిర్మల పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాడుతా

నవతెలంగాణ-కోదాడటౌన్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కోదాడకు చెందిన చింతాబాబు మాదిగ నియామకం అయ్యారు.శనివారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ చింతాబాబును ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ మాదిగ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పల్లేటి లక్ష్మణమాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్మాదిగ పాల్గొన్నారు.

ముగిసిన కృతజ్ఞతార్పణ కూటములు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఎల్జేఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో స్థానిక పాస్టర్ గంటేపంగు ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన 28వ వార్షికోత్సవ కృతజ్ఞతార్పణ కూటములు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు ముఖ్య ప్రసంగికులుగా సూర్యాపేట సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ప్రభుదాసు విచ్చేసి దైవ సందేశం అందించారు.అనంతరం పాస్టర్ ప్రభుదాసు సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ గంటేపంగి రజిని ఇమ్మానుయేల్, సంఘం అధ్యక్షులు మేకల యోహాన్, ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల పీటర్, సెక్రెటరీ నన్నెపంగనవీన్, ట్రెజరార్ మాతంగి ప్రవీణ్, సంఘం పెద్దలు నన్నెపంగసైదయ్య, గుగ్గిళ్ల మత్తయ్య, మేకలఇసాక్, సామేలు, సందీప్ రాజ్, నన్నెపంగ శ్రీను, గుగ్గిళ్ల విజయ్, భగత్, సతీష్, సూర్యాపేట సంఘ అధ్యక్షులు జాన్ సుమిత్ర, స్త్రీలు మణెమ్మ, రూతు, విజయ, కళమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి

నవతెలంగాణ-చింతలపాలెం

సామాజిక, ఆర్థిక, విద్యా ఉపాధి, రాజకీయ, కుల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ సురేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్వైజర్లకు సమగ్ర కుటుంబ సర్వేపై శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మొత్తం ఎన్యుమినేటర్స్ 82, సూపర్వైజర్లు ఏడుగురు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేముల గోపినాథ్ ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శాలిగౌరారం

తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో శనివారం కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు యూత్ కాంగ్రెస్ నాయకులు గోపినాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవ చేస్తూ భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండేందుకు తమ వంతు పాత్రను పోషిస్తూ ముందుకు వెళ్లాలని , గోపినాథ్ కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ఉంచాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూని వెంకటయ్య, చింత ధనంజయ ,వడ్లకొండ పరమేష్, బిక్షం రెడ్డి, యుగంధర్ రెడ్డి ,భూపతి వెంకన్న, బోడ అరుణ్ పాకాల సతీష్,దేవరకొండ జయరాజు, తోటకూరి పరుశరాములు, పల్స సైదులు, నూక కిషోర్ ,దేవరకొండ శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఒక జాతీయ పార్టీకి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షునిగా ఉన్న ఎంపీ లక్ష్మణ్ 6 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటే నోరు మెదపకుండా ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం కులగణన చేస్తుంటే వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నాటి అద్వాని నుంచి నేటి ప్రధాని మోడీ వరకు అందరు బీసీ వ్యతిరేకులేనని దుయ్యబట్టారు. బీజేపీ పార్టీనే కులగణన వ్యతిరేకి అని అన్నారు. లక్ష్మణ్ ఒక బీసీ బిడ్డగా కులగణన జరుగుతుంటే మద్దతు తెలవకున్నా పర్వాలేదు కాని మీ పార్టీ స్టాండ్ అదే కాబట్టి దానికి వ్యతిరేకంగా అదొక కుట్ర అని మాట్లాడడం బీసీలను అవమానించడమే అవుతుందన్నారు. వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు.

దోపిడీ, దౌర్జన్యాలను అరికట్టేందుకే విప్లవ పోరాటాలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సమాజంలో దోపిడీ, దౌర్జన్యాలను అరికట్టేందుకే విప్లవ పోరాటాలు అని, దీని ద్వారా సోషలిస్టు వ్యవస్థను ఏర్పరచుకోవడమే అమరవీరులకు మనం అర్పించే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వర్ రావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి గాంధీ పార్క్ వరకు ఎర్ర జెండాలతో ర్యాలీ నిర్వహించి గాంధీ పార్కులో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం ఎందరో అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. ప్రభుత్వం ఎదురు కాల్పుల పేరుతో చేసిన హత్యలలో, భూస్వామి గుండాలు చేసిన దాడులలో మరియు అనారోగ్యాలతో ఎంతోమంది అమరులు విప్లవోద్యమంలో అసువులు విడిచినారని,వారి త్యాగాలు హిమాలయాల కన్నా ఉన్నతమైన వని కొనియాడారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించలేని ప్రభుత్వాలు బడా పారిశ్రామికవేత్తలకు మాత్రం అనేక రాయితీలు ఇస్తూ దేశ సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి దోపిడీ వ్యవస్థను కూలదోసి సోషలిస్టు వ్యవస్థను ఏర్పరచుకోవడమే మనం అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అన్నారుఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య,కోదాడ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య,పిడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్,పిడమర్తి లింగయ్య, సురం రేణుక,జయమ్మ, సంతోషి మాత, అంబటి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

'మాదిగలను మోసగిస్తున్న సీఎం'

నవతెలంగాణ-కోదాడటౌన్

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగ జాతికి నమ్మక ద్రోహిగా వ్యవహరిస్తూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతికి తీవ్ర అన్యాయం చేస్తున్నాడని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ఆరోపించారు.మాదిగ విద్యార్థుల కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడటౌన్‌లోని ఎంఎస్ కళాశాలలో ఆ సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ పందింటి నవీన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో విద్య,ఉద్యోగ రంగాలలో మాదిగ, ఉపకులాలకు అన్యాయం జరుగుతున్నదన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమంతో పోరాడి సాధించుకున్న వర్గీకరణ తెలంగాణలో అమలు కాకపోవడంతో నోటికాడికి వచ్చిన ముద్దను రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ కోదాడ నియోజకవర్గ నూతన కమిటీని నిర్మాణం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జిగా తరుణ్ మాదిగను, కో ఇన్‌చార్జ గుండెపంగు త్రినాథ్ మాదిగను నియమించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కొండపల్లి అంజయ్య మాదిగ, యలమర్తి రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్య రాజు మాదిగ, పట్టణ నాయకులు వల్లపట్ల వంశీ మాదిగ, రాయల గోపి, ఎంఎస్ఎఫ్ నాయకులు రెమిడాల అశోక్ మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కవి డాక్టర్. అల్లామా ముహమ్మద్ ఇక్బాల్ 147వ జయంతి సందర్భంగా శనివారం ప్రపంచ ఉర్దూ దినోత్సవం పురస్కరించుకొని ఫలాహ్ మిల్లత్ ఎడ్యుకేషనల్ సొసైటీ నల్గొండ తరఫున డాక్టర్ ఎ.ఎ. ఖాన్ అధ్యక్షుడిగా నల్గొండలోని ఇక్బాల్ మినార్ ప్రకాశం బజార్లో ఘనంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు అబ్బగోని రమేష్ డా.అల్లామా ముహమ్మద్ ఇక్బాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సారే జహాన్ సే అచ్ఛా హిందుస్థాన్ హమారా" కవిత రాసిన అల్లామా ఇక్బాల్ సేవలు మరువలేనివని అన్నారు. ఫలాహ్ మిల్లత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆఫీస్ బేరర్లకు సిబ్బందిని వారు అభినందించారు. డాక్టర్ ఎ.ఎ.ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఫలాహ్ మిల్లత్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఖవాజా ఘోస్ మొహియుద్దీన్ హాషిమ్, సహాయ అధ్యక్షుడు ముహమ్మద్ నసీరుద్దీన్, ఉపాధ్యక్షులు ముహమ్మద్ ఇబ్రహీం, మహ్మద్ షరీఫ్ నేషనల్, సహాయ కార్యదర్శి ముహమ్మద్ అలీముద్దీన్, కోశాధికారి మూసాఖాన్, సభ్యులు ముజ్జబ జలాల్, సయ్యద్ గౌసుద్దీన్, మౌలానా జమాల్, ఇంజనీర్ జునైద్ హష్మీ, యం.ఎ.జలీల్, జమీర్ అహ్మద్, బుర్హాన్ షరీఫ్, ముహమ్మద్ ముజమ్మిల్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్.శ్రీనివాస్ డి ఐ రాజు టీఎన్జీవోస్, మాజీ కౌన్సిలర్ షఫీ నవాజ్ ఖాన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని చీమలగడ్డకు చెందిన నకిరేకంటి సందీప్ కుమారుడి జన్మదిన వేడుకలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.నకిరేకల్ పట్టణానికి చెందిన చౌగోని మల్లయ్య కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నకిరేకల్ పట్టణానికి చెందిన కందగట్ల శ్రీనివాస్ కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నూతన వధూవరులను ఆశ్వీరదించిన చిరుమర్తి

నకిరేకల్ : నకిరేకల్ పట్టణానికి చెందిన చౌగోని మల్లయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన యనల లక్ష్మారెడ్డి కుమారుడి హల్దీ ఫంక్షన్ కు హాజరై ఆశీర్వదించారు.చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన కొంతం బాల్ రెడ్డి కూతురి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రామన్నపేట పర్యటనలో భాగంగా శనివారం వెలిమినేడు పీఏసీఎస్ చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు కలిశారు. కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు కాటం వెంకటేశం, ఎద్దులపురి కృష్ణ ,కోనేటి కృష్ణ తదితరులు ఉన్నారు.

జార్జి రెడ్డి పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-గుడిపల్లి

జార్జిరెడ్డి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంరాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ నూతన కమిటీ నీ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గా ఎస్.అంజి, (భీమనపల్లి, గుడిపల్లి మండలం)ఉపాధ్యక్షులు గా రుక్సత్ పాషా, ప్రశాంత్, సతీష్, సహాయ కార్యదర్శులు గా కోటేశ్వర్, శివ కుమార్, కోశాధికారి గా ధనుష్‌తో పాటు మరో 15 మందితో కమిటీని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.నాగేశ్వర రావు, ఎన్.సుమంత్‌ల సమక్షంలో ఎన్నుకున్నారు.

ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటి కుటుంబ సర్వే హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, తదితరులు పాల్గొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటి కుటుంబ సర్వే పై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేకు అత్యంత ప్రాధాన్యిస్తున్నదని, అందువల్ల సర్వేకు సంబంధించి ప్రజలలో ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను జాగ్రత్తగా సేకరించాలని, ఈ విషయంలో ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయికి వెళ్లేటప్పుడు సరైన ఫామ్స్‌తో పాటు, అన్ని వివరాలు సేకరించేలా చూడాలన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష తేదీ19 వరకు పొడిగింపు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి క్యాంపు నందు ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి,11వ తరగతిలో ప్రవేశం కోసం ప్రవేశ ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్ లైన్లో దరఖాస్తు గడువును పరిపాలనా కారణాల రీత్యా నవంబరు 19వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ నాగభూషణం శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి నల్లొండ జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 8వ తరగతి , 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ యొక్క కేటగిరి జనరల్, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, ఏరియా గ్రామీణ, అర్బన్, వైకల్యం, మీడియం ఆఫ్ ఎగ్జామినేషన్ వివరాలలో సవరణలు చేసుకోవడానికి ఆన్లైన్ సవరణ చివరి తేదీ ముగిసిన తరువాత ఈ నెల 20, 21తేదీలలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.